# శుభోదయం!

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 295, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం - 07- జనవరి - 2025


## షేక్ హసీనాపై మరోసారి వారెంట్ జారీ చేసిన బంగ్లాదేశ్ కోర్టు



షేక్ హసీనాతో పాటు 12 మంది పేర్లను చేర్చిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఆఫ్ బంగ్లాదేశ్

కోర్టు ఎదుట హాజరు కావడానికి ఫిబ్రవరి 12 వరకు గడువు

గత అక్టోబర్‌లో మొదటిసారి నోటీసులు జారీ చేసిన కోర్టు

2

## బీజేపీ నేత వివాదాస్పద వ్యాఖ్యలు.. కంటతడిపెట్టిన ఢిల్లీ సీఎం అతిషి..



ఢిల్లీ బీజేపీ నేత రమేష్ బిదూరీ తరచూ వివాదాస్పద వ్యాఖ్యలు

ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ఏకంగా తన తండ్రినే మార్చేశారని రమేష్ బిదూరీ వ్యాఖ్య

2

## బెంగళూరులో చైనా వైరస్.. ఇద్దరు పసికందులకు హెచ్ఎంపీవీ పాజిటివ్




చైనాలో వేలాదిగా బయటపడుతున్న వైరస్ కేసులు

జపాన్ కూ వ్యాపించిన హెచ్ఎంపీవీ.. భారత్ లో రెండు కేసులు నమోదు

2



## భీకర మంచు తుఫాన్..

7 రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ ..

వణికిపోతున్న అమెరికా

అమెరికాపై మంచు తుఫాన్ అటాక్

వింటర్ స్టార్మ్ సుమారు 6 కోట్ల మంది అమెరికన్లపై తీవ్ర ప్రభావం

న్యూయార్క్: అమెరికాపై మంచు తుఫాన్ అటాక్ చేసింది. వింటర్ స్టార్మ్ సుమారు 6 కోట్ల మంది అమెరికన్లపై తీవ్ర ప్రభావం చూపనున్నది. మిగతా..2లో

## దక్షిణాది నుంచి బీజేపీలో
# కీలక నేతగా కిషన్ రెడ్డి

**ఇటు పార్టీ.. అటు ప్రభుత్వం..**

ఉత్తరాది ఊపుతో దక్షిణాన పాగా వేయాలి

కేంద్రంలోని అధికార బీజేపీ పావులు

దక్షిణాన పార్టీ బలోపేతంపై ఫోకస్‌లో భాగంగా కీలక నిర్ణయాలు



హైదరాబాద్: ఉత్తరాది ఊపుతో దక్షిణాన పాగా వేయాలని కేంద్రంలోని అధికార బీజేపీ పావులు కదుపుతోంది. దీనికి సంబంధించి చాలా ఏళ్లుగా పక్కా వ్యూహాలు రచిస్తోంది. దక్షిణాన పార్టీ బలోపేతంపై ఫోకస్‌లో భాగంగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ కార్యచరణను అమలు చేసే విషయంలో ఆ పార్టీ అధిష్టానం ఇప్పుడు ఓ నేత వైపు చూస్తోంది. ఈ ప్రయత్నాల్లో భాగంగా ఇప్పటికే ఆ నేతకు ఇటు పార్టీ వ్యవహారాలు, అటు కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతలు ఇచ్చారు. ఆయనెవరో కాదు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి. తెలంగాణకు చెందిన కిషన్ రెడ్డికి అధిష్టానం వద్ద ప్రాధాన్యత రోజురోజుకు పెరిగిపోతుంది. మోడీ, అమిత్ షాలకు కిషన్ రెడ్డి పనితీరుపై అమితమైన నమ్మకముంది. దీంతో ఇటు పార్టీ.. అటు ప్రభుత్వ పరంగా ఆయనకు కీలక పదవులు, బాధ్యతలు అప్పగించారు. మిగతా..2లో

## ఉగాదికి తీపి కబురు : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

ఏపీలో మరో హామీ అమలుకు డేట్ ఫిక్స్..! టీడీపీ ట్వీట్




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని టీడీపీ కూటమి సర్కారు మరో హామీ అమలుకు సిద్ధమైంది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి సూపర్ సిక్స్ పథకాలతో పాటుగా పలు హామీలు ఇచ్చింది. జనసేన, టీడీపీ, బీజేపీ కలిసి సంయుక్తంగా మ్యానిఫెస్టో విడుదల చేశాయి. ఈ మేనిఫెస్టోలో చెప్పిన విధంగానే మరో హామీని అమలు చేసేందుకు కూటమి సర్కారు నిర్ణయించిందని.. టీడీపీ తెలిపింది. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించింది. కోటీ 43 లక్షల పేద కుటుంబాలకు రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా అందించే ఈ పథకం ఏప్రిల్ 1 నుంచి అమలు కానుందంటూ టీడీపీ వెల్లడించింది. ప్రతి కుటుంబానికి రూ.2,500 వరకు ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపింది.ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీ కూటమి సర్కారు మరో హామీ అమలుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ వెల్లడించింది.



## హిందూ ధర్మాన్ని అవమానించే సినిమాలను బహిష్కరించాలి : అనంత శ్రీరామ్

విజయవాడ : తెలుగు సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ సినిమాలపై షాకింగ్ కామెంట్స్ చేశారు."మన దీక్ష దేవాలయ రక్ష" నినాదంతో ఆదివారం ఏపీలోని అమరావతి పరిధిలో ఉన్న కేసరపల్లిలో విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాలు హైందవ శంఖారావం బహిరంగ సభను ఏర్పాటు చేశాయి. ఈ సభకు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక నుంచి ప్రజలు తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనంత శ్రీరామ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

- గత ఐదేళ్ల విధ్వంస పాలనతో కుప్పం అభివృద్ధి నిలిచిపోయింది....ఇక అన్ స్టాపబుల్ గా నియోజకవర్గ అభివృద్ధి
- మోడల్ నియోజకవర్గంగా, టూరిజం హబ్ గా మార్చేందుకు నిర్దిష్ట ప్రణాళిక
- పీపీపీ విధానంతో కుప్పం దశాదిశ మారుస్తా
- యువతకు ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగానే అడుగులు
- స్వర్ణ కుప్పం విజన్-2029 డాక్యుమెంట్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు




కుప్పం: రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అయినా కుప్పానికి ఎమ్మెల్యేనే అని, 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన కుప్పం ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకులు కక్షపూరితంగా కుప్పం అభివృద్ధిని అడ్డుకున్నారని, టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై కుప్పం అభివృద్ధి అన్ స్టాపబుల్ అని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకే స్వర్ణ కుప్పం విజన్ 2029 నిర్ధేశించుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్ 2029 డాక్యుమెంట్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఆవిష్కరించారు. ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి వివరించారు. ముందుగా కుప్పం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులిపర్తి నాని ఎంఎల్ఏ లు ఎంపీలు ఘన స్వాగతం పలికారు .

### కుప్పంలో అభివృద్ధి పరుగులు

2024 ఎన్నికల తర్వాత నేను 2వ సారి కుప్పం వచ్చాను. కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ఏర్పాటు చేసి దానికి స్పెషల్ ఆఫీసర్ గా యువ ఐఏఎస్ కు బాధ్యతలు అప్పగించా. కుప్పంలో దాదాపు 65 వేల కుటుంబాల వరకూ ఉన్నాయి. ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకున్నాము. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేస్తాం. కుప్పం నియోజకవర్గంలో పేదరికం లేకుండా ఉండేందుకు ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు స్థాపించి 15 వేల ఉద్యోగాల కల్పన,100 శాతం సోలరైజేషన్, రహదారుల నిర్మాణం, జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు, నైపుణ్య శిక్షణా కేంద్రాల ఏర్పాటు, కార్గో ఎయిర్ పోర్టు పూర్తిచేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం, అర్హులకు పెన్షన్లు, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ, సూపర్ స్పెషాలిటీ ఏరియా ఆస్పత్రి నిర్మాణం, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత నీరు, ఎలక్ట్రికల్ సైకిళ్లు పంపిణీ, డ్వాక్రా మహిళలకు మిగతా..2లో



2

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల దుశ్చర్య..

మందుపాతర పేలి ఎనిమిది మంది జవాన్లు మృతి

8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే మృతి

మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలు

## అభిమానుల మృతి... పరిహారం ప్రకటించిన
# పవన్ కల్యాణ్... రామ్ చరణ్

### మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల ఆర్థిక సాయం

- అభిమానుల మృతిపై రామ్ చరణ్ ప్రగాఢ సంతాపం...
- రాజమహేంద్రవరంలో 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్
- ఈ వేడుకలో పాల్గొని తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో రోడ్డు ప్రమాదం
- ఈ దుర్ఘటనలో ఆరవ మణికంఠ, తోకాడ చరణ్ మృత్యువాత
- ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పవన్
- మృతుల కుటుంబాలకు చెరో రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటన



అమరావతి: 'గేమ్ ఛేంజర్' ఈవెంట్‌కు హాజరై తిరిగి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఇద్దరు అభిమానుల కుటుంబాలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిహారం ప్రకటించారు. జనసేన తరపున రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఈ ఘటనపై ఆయనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన మిగతా..2లో

## త్వరలోనే భారత్‌లో
# బుల్లెట్ ట్రైన్..



### చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. చర్లపల్లితో పాటు దేశవ్యాప్తంగా పలు రైల్వే ప్రాజెక్టలను ప్రధాని మోదీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. చర్లపల్లితో పాటు దేశవ్యాప్తంగా పలు రైల్వే ప్రాజెక్టలను మిగతా..2లో

# హిందూ ధర్మాన్ని అవమానించే సినిమాలను బహిష్కరించాలి : అనంత శ్రీరామ్

మొదటి పేజి తరువాయి

"హిందూ సమాజానికి సినీ రంగం తరపున నేను క్షమాపణలు చెబుతున్నాను. క్షమాపణ చెప్పకపోతే నాకు ఇక్కడ మాట్లాడే అర్హత లేదు. మన పురాణాలు, ఇతి హాసాల గొప్పతనాన్ని సినిమాల్లో తగ్గించి చూపిస్తున్నారు. ఇటీవల కాలంలో పలు సినిమాల్లో హైందవ ధర్మంపై దాడి జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. కొన్ని సినిమాల్లో హైందవ పురాణాలను వక్రీకరించి చూపిస్తున్నారని ఆరోపించారు.ప్లాన్ ప్రకారమే సినిమాల్లో హైందవ ధర్మ హననం జరుగుతోందని అనంత శ్రీరామ్ వ్యాఖ్యానించారు. హిందూ ధర్మాన్ని అవమానించేలా తీసే సినిమాలను ప్రభుత్వం వెంటనే బహిష్కరించాలని కోరారు. చరిత్రను వక్రీకరించి హిందూ ధర్మాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. వ్యాసుడు, వాల్మీకిల రచనలను వినోదం కోసం వక్రీకరించారు" అని అనంత శ్రీరామ్ తెలిపారు. "కల్కి 2898 ఏడీ సినిమాలో కర్ణుడి పాత్రను హైలెట్ చేశారు. ఆయన్ను శూరుడు అంటే ఎవరు ఒప్పుకోరు. సినిమాల్లో పురాణాలపై ఇలాంటి వక్రీకరణలు చూసి నేనే సిగ్గుపడుతున్నాను. ఎవరు చేసినా తప్పును తప్పే అని చెప్పాలి" అని ఆయన తెలిపారు."కల్కి సినిమాలో కర్ణుడి పాత్రకు ఆపాదించిన గొప్పతనాన్ని చూసి నేను సినిమా వాడిగా సిగ్గు పడుతున్నా. ఈ కృష్ణా జిల్లాకే చెందిన దర్శకులు, నిర్మాతలే ఈ పొరపాటు గురించి చెప్పకపోతే ఎలా ? ఇలా పాత్రల ఔన్నత్యాన్ని మారిస్తే.. హైందవ ధర్మాన్ని ఆచరించినట్టు కాదు" అని అనంత శ్రీరామ్ కామెంట్ చేశారు. "సినిమా అనేది వ్యాపారాత్మకమైన కళ, కళాత్మకమైన వ్యాపారం. ఈ రెండింటిని జోడించే క్రమంలో హిందూ ధర్మానికి కళంకం కలుగుతోంది. జరిగే తప్పులను తాను బాహాటంగానే విమర్శిస్తున్నాను. సినీ రంగానికి చెందిన వాడిగా ఇప్పటివరకు సినిమాల్లో జరిగిన హైందవ ధర్మ వ్యక్తిత్వ హననం గురించి సమాజానికి చెబుతున్నాను" అని అనంత శ్రీరామ్ వ్యాఖ్యానించారు.

# షేక్ హసీనాపై మరోసారి వారెంట్ జారీ చేసిన బంగ్లాదేశ్ కోర్టు

బంగ్లాదేశ్: బంగ్లాదేశ్‌లో పలువురి అదృశ్యం, హత్యలకు సంబంధించి ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాపై బంగ్లాదేశ్‌కు కోర్టు ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ (ఐసీటీ) ఈరోజు మరో వారెంట్ జారీ చేసింది. ఇందులో షేక్ హసీనాతో పాటు మరో పన్నెండు మంది పేర్లను చేర్చింది. కోర్టు ఎదుట హాజరు కావడానికి వారికి ఫిబ్రవరి 12వ తేదీ వరకు గడువు ఇచ్చింది. షేక్ హసీనా రక్షణ సలహాదారు, మేజర్ జనరల్ (రిటైర్డ్) తారిక్ అహ్మద్ సిద్దిఖీ, మాజీ ఐజీ బెనజీర్ అహ్మద్, మాజీ నేషనల్ టెలి కమ్యూనికేషన్స్ మానిటరింగ్ సెంటర్ డీజీ జియావుల్ అహ్‌సాన్ తదితరులు ఉన్నారు. షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి పారిపోయి వచ్చిన తర్వాత ఆమెకు వారెంట్ జారీ కావడం ఇది రెండోసారి. గత ఏడాది అక్టోబర్‌లో మొదటిసారి నోటీసు జారీ అయింది. ఈసారి షేక్ హసీనాకు వారెంట్ జారీ చేసిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్... ఇంటర్‌పోల్ సాయం కూడా కోరింది. మొదటిసారి నోటీసులు జారీ చేసినప్పుడు నవంబర్ 18న తమ ఎదుట విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ విచారణకు హాజరు కాలేదు. దీంతో ఐటీసీ మరోసారి నోటీసులు జారీ చేసింది.

## బీజేపీ నేత వివాదాస్పద వ్యాఖ్యలు..

# కంటతడిపెట్టిన ఢిల్లీ సీఎం అతిషి..

ఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ ఒక్కసారిగా ఏడ్చేశారు. ఢిల్లీ బీజేపీ నాయకుడు, కల్కాజీ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి రమేష్ బిదూరీ అతిషి గురించి చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలపై స్పందిస్తూ ఆమె కంటతడి పెట్టారు. రమేష్ బిదూరీ వ్యాఖ్యలు తనను తీవ్ర ఆవేదనకు గురిచేశాయని అన్నారు. ఢిల్లీ బీజేపీ నేత రమేష్ బిదూరీ తరచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ గురించి ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వస్తే ఢిల్లీ రోడ్లను ప్రియాంకాగాంధీ బుగ్గల్లా నున్నగా తీర్చిదిద్దుతామని అన్నారు. తాజాగా ఆదివారం రోహిణిలో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ ముఖ్యమంత్రిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ఏకంగా తన తండ్రినే మార్చేశారని రమేష్ బిదూరీ వ్యాఖ్యానించారు. అతిషి తన పేరు చివరలో గతంలో మార్లినా అని రాసుకునే వారని, ఇప్పుడు మార్లినా స్థానంలో సింగ్ వచ్చి చేరిందని ఆయన ఎద్దేవా చేశారు. ఇది ఆమ్ ఆద్మీ పార్టీ నేతల సంస్కృతి అని దెప్పిపొడిచారు. ఇవాళ ఆ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ అతిషి ఏడ్చారు. కాగా రమేష్ వ్యాఖ్యలను అంతకుముందే ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ కూడా కొట్టిపారేశారు.

# బెంగళూరులో చైనా వైరస్.. ఇద్దరు పసికందులకు హెచ్‌ఎంపీవీ పాజిటివ్

బెంగళూరు: చైనాలో బయటపడ్డ కొత్త వైరస్ హెచ్‌ఎంపీవీ భారత్ లోకి ప్రవేశించింది. బెంగళూరుకు చెందిన మూడు నెలల పాపతో పాటు మరో ఎనిమిది నెలల బాబుకు ఈ వైరస్ సోకినట్లు పరీక్షల్లో బయటపడింది. ఈ విషయాన్ని కర్ణాటక ప్రభుత్వం నిర్ధారించింది. ఓ ప్రైవేట్ ల్యాబ్ లో నిర్వహించిన వైద్య పరీక్షలో వైరస్ పాజిటివ్ గా తేలిందని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) ఓ ప్రకటనలో పేర్కొంది. ఇప్పటి వరకు చైనా, జపాన్ లకే పరిమితమైన ఈ కొత్త వైరస్ బెంగళూరు చిన్నారులకు సోకడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. వారికి ఈ వైరస్ ఎలా సోకిందనే వివరాలు ఇంకా తెలియరాలేదని, వైరస్ స్ట్రెయిన్ వైద్య నిపుణులకు అంతుబట్టడంలేదని కర్ణాటక వైద్యారోగ్య శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ వైరస్ సోకిన వారిలో ఫ్లూ తరహాలో దగ్గు, జలుబు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ప్రధానంగా పదకొండు సంవత్సరాల లోపు వయసున్న చిన్నారులలోనే ఈ వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉన్నట్లు చైనా వైద్య నిపుణులు చెబుతున్నారు. చైనాలో ఇటీవల ఈ వైరస్ వ్యాప్తి విపరీతంగా పెరుగుతోంది. పలుచోట్ల వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడానికి అక్కడి ప్రభుత్వం ఆంక్షలు కూడా విధించింది. హెచ్‌ఎంపీవీ వైరస్ జపాన్ కూ వ్యాపించింది.

# భీకర మంచు తుఫాన్.. 7 రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ ..

న్యూయార్క్: అమెరికాపై మంచు తుఫాన్ అటాక్ చేసింది. వింటర్ స్టార్మ్ సుమారు 6 కోట్ల మంది అమెరికన్లపై తీవ్ర ప్రభావం చూపనున్నది. అనేక ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మొత్తం ఏడు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. కాన్సాస్ సిటీపై పెను ప్రభావం పడింది. మిస్సోరీ, కెంటకీ, వర్జీనియా, వెస్ట్ వర్జీనియా, అర్కాన్సాస్, న్యూజెర్సీ రాష్ట్రాల్లోనూ మంచు తుఫాన్ బీభత్సం సృష్టిస్తున్నది. మంచు తుఫాన్‌కు బ్లెయిర్‌గా నామకరణం చేశారు. సుమారు 30 రాష్ట్రాల్లో ఆ తుఫాన్ ప్రభావం ఉన్నది. బ్లెయిర్ మంచు తుఫాన్ వల్ల.. అధిక స్థాయిలో మంచు, ఐస్, సబ్ జీరో ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. పోలార్ వొర్టెక్స్ వల్ల విపరీత వాతావరణ పరిస్థితులు ఏర్పడినట్లు వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వీస్తున్న చల్లటి గాలి.. సెంట్రల్ అమెరికాను ప్రస్తుతం వణికిస్తున్నది. ఇప్పటికే వేల సంఖ్యలో విమానాలు ఆలస్యం అవుతున్నాయి. కొన్నింటిని రద్దు కూడా చేశారు. తుఫాన్ వల్ల అనేక ప్రాంతాల్లో రోడ్లు జామయ్యాయి. స్కూళ్లను మూసివేశారు. సోమవారం తర్వాత పరిస్థితులు మెరుగయ్యే అవకాశాలు ఉన్నట్లు వెదర్ శాఖ తెలిపింది. కాన్సాస్ సిటీలో 32 ఏళ్ల తర్వాత మళ్లీ భారీ స్థాయిలో మంచు కురిసింది. రానున్న కొన్ని రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరీ దారుణంగా పడిపోనున్నాయి. మైనస్ 10 నుంచి 15 డిగ్రీలకు పడిపోయే ఛాన్సు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. కాన్సాస్‌కు ప్రత్యేకంగా అలర్ట్ జారీ చేశారు. ఇండ్ల నుంచి ఎవరూ బయటకు రావొద్దు అన్నారు. ఫిలడెల్ఫియాలో స్కూళ్లు, ప్రభుత్వ ఆఫీసులను మూసివేశారు. మిస్సోరీ, ఇలియనాస్, లూసియానా, కెంటకీ రాష్ట్రాల్లో.. సుమారు రెండు లక్షల ఇండ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. భీకరంగా కురుస్తున్న మంచు, వర్షం వల్ల.. కాన్సాస్ విమానాశ్రయాన్ని మూసివేశారు. మంచు తుఫాన్ ప్రభావం ఉన్న రాష్ట్రాల్లో.. వందల సంఖ్యలో కారు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. మిస్సోరీలో దాదాపు 600 వాహనాలు హైవేపై మంచులో చిక్కుకుపోయాయి. వర్జీనియా రాష్ట్రంలో 135 ప్రమాదాలు జరిగాయి.

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల దుశ్చర్య..

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడ్డారు. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. జవాన్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ జవాన్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయితే కూంబింగ్ తర్వాత తిరిగి వెళ్తున్న జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని పేలుళ్లకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పేలుడు జరిగిన పరిసర ప్రాంతాల్లో పోలీసులు కూంబింగ్ చేపట్టారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఘటనను బస్తర్ రీజియన్ ఐజీ ధృవీకరించారు.

# చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల మేలు కోసమే ఆలోచిస్తారు

### గత ప్రభుత్వం రైతులను విస్మరించిందన్న నాదెండ్ల

### రైతులకు సరిగా ధాన్యం డబ్బులు ఇవ్వలేదని విమర్శలు

### కూటమి ప్రభుత్వం రైతు కుటుంబాల్లో సంక్రాంతి తీసుకొచ్చిందని వెల్లడి

అమరావతి: గత ప్రభుత్వం రైతులను విస్మరించింది అంటూ రాష్ట్ర పౌరసరఫరాలు, ఆహార శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సోషల్ మీడియాలో స్పందించారు. వైసీపీ వాళ్లు రైతులకి ధాన్యం డబ్బులు కూడా సక్రమంగా ఇవ్వలేదనే వాస్తవాన్ని గణాంకాలే చెబుతున్నాయని విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వం రైతుల కుటుంబాల్లో సంక్రాంతి తీసుకువచ్చిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల మేలు కోసమే ఆలోచిస్తారని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. "జనవరి 5వ తేదీ నాటికి ఖరీఫ్ సీజన్లో 4,15,066 మంది రైతుల నుంచి 27,00,00 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేశాము. బాధ్యతలు విస్మరించిన గత ప్రభుత్వం నాటి ఖరీఫ్ లో 2,12,431 మంది నుంచే ధాన్యం తీసుకొంది. మా ప్రభుత్వం ధాన్యం సేకరణ చేయడమే కాదు 24 గంటల లోపు రైతుల ఖాతాలకు సొమ్ము జమ చేస్తోంది. రూ.6,083.69 కోట్లు చెల్లింపులు చేశాం" అని నాదెండ్ల వివరించారు.

# దక్షిణాది నుంచి బీజేపీలో కీలక నేతగా కిషన్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయనకు మరోసారి బాధ్యతలు అప్పగించిన హైకమాండ్.. రెండోసారి కేంద్రమంత్రిగా అవకాశం కల్పించింది. అలాగే సార్వత్రిక ఎన్నికలకు తమిళనాడు ఎన్నికల ఇన్ చార్జ్ గా కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఇటీవల జరిగిన జమ్ము కాశ్మీర్ ఎన్నికల ఇన్ చార్జ్ గా కూడా కిషన్ రెడ్డి వ్యవహరించారు. పార్టీ తనపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయని కిషన్ రెడ్డి.. తొలిసారి జమ్ముకాశ్మీర్‌లో బీజేపీకి అత్యధిక సీట్లు సాధించేలా రాజకీయ చతురతను ప్రదర్శించారు. తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి.. ఇక్కడ అధికార పగ్గాలు కైవసం చేసుకోవాలని బీజేపీ అధిష్ఠానం టార్గెట్ పెట్టుకుంది. అందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రచిస్తోంది. కిషన్ రెడ్డికి కేంద్రంలో మంత్రిగా బిజీగా ఉన్నారు. అయినా దక్షిణాది రాష్ట్రాలు.. ముఖ్యంగా తెలంగాణ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయానికి కీలక వ్యక్తిగా కిషన్ రెడ్డే వ్యవహరిస్తున్నారు. తాజాగా కిషన్ రెడ్డికి సంస్థాగతంగా మరో కీలక బాధ్యతను అప్పగించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా సాగుతున్న సంస్థాగత ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర అధ్యక్షుల ఎంపికకు ఆయా రాష్ట్రాలకు ఇన్ చార్జులను అధిష్ఠానం ఎంపిక చేసింది. తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎంపికకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఇన్ చార్జిగా నియమించారు. దీంతో సౌత్ పై ఫోకస్ లో భాగంగా తెలంగాణతో పాటు తమిళనాడులో పార్టీ బలోపేతంలో భాగంగా అన్ని తెలిసిన కిషన్ రెడ్డే సరైన వ్యక్తిగా మోడీ, అమిత్ షా భావిస్తున్నారు. కేంద్రమంత్రిగా ఉన్నా పార్టీ వ్యవహారాల్లోనూ కిషన్ రెడ్డికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని కేడర్ చర్చించుకుంటోంది. మరోవైపు బీజేపీ జాతీయ అధ్యక్ష ఎంపికలో భాగంగా ఈ సారి దక్షిణ భారతం నుంచి ఎంపిక చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందులో కిషన్ రెడ్డి పేరును కూడా బీజేపీ జాతీయాధ్యక్షుడిగి అధిష్ఠానం పరిశీలించిందన్న టాక్ వినిపిస్తోంది. అయితే కిషన్ రెడ్డి సున్నితంగా ఈ ప్రతిపాదనను తిరస్కరించినట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా దక్షిణాదిన బీజేపీకి బలమైన నేతగా.. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నిలుస్తున్నారు. సౌత్ అనగానే బీజేపీ అగ్రనేతలంతా కిషన్ రెడ్డి వైపే చూస్తున్నారంటే ఎంత ప్రాధాన్యత ఉందో అర్థం చేసుకోవచ్చు.

# కూటమి : కొత్త వైరస్‌పై భయాందోళనలు..



అమరావతి : కొత్త వైరస్ వ్యాప్తిపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. చైనా, జపాన్ దేశాలలో హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు భారీగా నమోదవుతున్న తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అప్రమత్తమయ్యాయి. ప్రస్తుతానికి మన దేశంలో కొత్త వైరస్ కేసులు నమోదు కాలేదని.. ఆందోళన అవసరం లేదని అధికారులు చెప్తున్నారు. అయితే కొవిడ్ తరహాలోనే కొత్త వైరస్ లక్షణాలు ఉంటాయని ఏపీ ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ పద్మావతి తెలిపారు. ప్రస్తుతానికి ఎలాంటి కేసులు నమోదు కాలేదని.. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవాళ్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హెచ్‌ఎంపీవీ వైరస్.. పూర్తిగా చెప్పాలంటే హ్యూమన్ మెటా న్యూమో వైరస్.. గత కొన్ని రోజులుగా దేశ ప్రజలను ఆందోళన పరుస్తున్న అంశమిది. చైనాలో ఈ వైరస్ కేసులు భారీగా నమోదవుతున్న నేపథ్యంలో.. కరోనా తరహాలో మరో మహమ్మారి తప్పదా అనే ఆందోళన వ్యక్తమవుతోంది. చైనాతో పాటుగా జపాన్‌లోనూ భారీగా కేసులు నమోదవుతున్న వేళ.. ఈ భయం మరింత ఎక్కువైంది. ఇక ఇప్పటికే కొవిడ్ మహమ్మారి విలయ తాండవాన్ని చూసిన దేశం, కేంద్ర ప్రభుత్వం.. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ కొత్త వైరస్ గురించి ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతోంది. ప్రస్తుతానికి మన దేశంలో ఈ కొత్త వైరస్ కేసులేవీ నమోదు కాలేదని.. ఆందోళన అక్కర్లేదని అధికారులు చెప్తున్నారు.ఈ నేపథ్యంలోనే హెచ్‌ఎంపీవీ వైరస్ గురించి ఏపీ ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ పద్మావతి కీలక వ్యాఖ్యలు చేశారు. హెచ్‌ఎంపీవీ వైరస్ సోకిన తర్వాత మూడు నుంచి 10 రోజుల్లోగా వ్యాధి లక్షణాలు బయటపడుతాయని చెప్పారు. సాధారణ జలుబు లక్షణాలే ఈ వైరస్ సోకిన వారికి కూడా ఉంటాయన్న ఏపీ ప్రజారోగ్యశాఖ డైరెక్టర్.. దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం, ముక్కు దిబ్బెడ వంటి సమస్యలు కన్పిస్తాయని తెలిపారు. అయితే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో హెచ్‌ఎంపీవీ కేసులు లేవని పద్మావతి తెలిపారు. దేశంలోనూ ఎలాంటి కేసులు నమోదు కాలేదని వివరించారు. కొత్త వైరస్ గురించి ప్రజలు ఎవరూ భయపడాల్సిన పనిలేదన్నారు.కొత్త వైరస్ న్యూమో విరిలే కుటుంబానికి చెందినదని.. కొవిడ్ తరహాలోనే ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఏపీ ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ పద్మావతి వెల్లడించారు. వైరస్ సోకిన వ్యక్తులు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వారి నోటి నుంచి వెలువడే తుంపర్లు ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుందన్నారు. వ్యాధి సోకిన వారితో షేక్ హ్యాండ్స్, సన్నిహితంగా మెలగడం ద్వారా వైరస్ విస్తరించే అవకాశం ఉందన్నారు. వైరస్ సోకిన వారిలో సాధారణ ఫ్లూ లక్షణాలే ఉంటాయని.. కొన్నిసార్లు న్యూమోనియా, బ్రాంకైటిస్ (ఆస్తమా) వంటి శ్వాసకోశ సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు.హెచ్‌ఎంపీవీ వైరస్ నియంత్రణ కొవిడ్ సమయంలో పాటించిన జాగ్రత్తలనే పాటించాలని డాక్టర్ పద్మావతి సూచించారు. సబ్బు నీటితో చేతులు శుభ్రపరుచుకోవడం, కర్చీఫ్ వాడటం, రద్దీగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండటం, ఒకరి వస్తువులను మరొకరు వాడకుండా ఉండటం వంటి చర్యల ద్వారా వైరస్ వ్యాప్తిని నిరోధించవచ్చని సూచించారు. అలాగే వైరస్ లక్షణాలు కనిపిస్తే క్వారంటైన్‌లో ఉండడం మంచిదని సూచించారు. వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని పద్మావతి సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని వివరించారు.

# ఉగాదికి తీపి కబురు : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

మొదటి పేజి తరువాయి




తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ఈ విషయం వెల్లడించింది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మరో హామీని అమలు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటూ టీడీపీ ట్వీట్ చేసింది. ఎన్నికల సమయంలో సూపర్స్ సిక్స్ గ్యారెంటీలతో పాటు టీడీపీ కూటమి అనేక హామీలు ఇచ్చింది. ఈ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్న కూటమి ప్రభుత్వం.. ఇప్పటి వరకూ సూపర్ సిక్స్ హామీల్లోని సామాజిక భద్రతా పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని కూడా ఉగాది నుంచి ప్రారంభిస్తామని తెలిపింది.అలాగే విద్యార్థులకు ఏడాదికి రూ.15000 అందించే తల్లికి వందనం పథకం వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తామని ఇప్పటికే ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. అలాగే రైతులకు ఏడాదికి రూ.20000 అందించే అన్నదాత సుఖీభవ పథకాన్ని పీఎం కిసాన్ యోజనతో కలిపి ఇస్తామని తెలిపింది. ఇవి కాక ఉచిత ఇసుక, అన్నా క్యాంటీన్లు, నూతన మద్యం విధానం, మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి నిర్ణయాలను తీసుకున్నారు. తాజాగా ఏప్రిల్ ఒకటి నుంచి 1.43 కోట్ల కుటుంబాలకు రూ.25 లక్షల వరకూ ఆరోగ్య బీమా అందించే పథకాన్ని అమలు చేస్తామని టీడీపీ ట్వీట్ చేసింది. ఇందుకోసం ప్రతి కుటుంబం తరుపున ప్రభుత్వమే రూ.2500 ప్రీమియం చెల్లిస్తుందంటూ ట్వీట్ చేసింది.అసలు విషయంలోకి వస్తే.. ఆరోగ్య శ్రీ పథకం అమలులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్పులు చేయనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగుతున్నాయి. అయితే... ఏప్రిల్ ఒకటి నుంచి బీమా విధానంలో ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు సేవలు కొనసాగించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఏపీ వైద్యరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సైతం ఇదే విషయాన్ని వెల్లడించారు. ఆరోగ్య సేవలను బీమా విధానంలో అందించాలని ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పథకం పరిధిలోని అన్ని చికిత్సలను బీమా విధానంలోనూ కొనసాగిస్తామన్నారు. అవసరమైతే చికిత్సల సంఖ్యను పెంచుతామని.. 25 లక్షల వరకూ ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.అయితే ప్రస్తుతం ఉన్న విధానం తరహాలో కాకుండా.. ఆరోగ్య సేవలకు బీమా విధానం అమలు చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఈ విధానంలో ఎంపిక చేసిన ఇన్సూరెన్స్ సంస్థలకు ప్రభుత్వం ముందుగానే ప్రజల తరుపున ప్రీమియం చెల్లిస్తుంది. ఆ తర్వాత ఎప్పుడైనా అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకున్నప్పుడు బీమా సంస్థలు.. ఆస్పత్రులకు చెల్లింపులు చేస్తాయి. ఈ విధానం ద్వారా చికిత్సను ప్రారంభించేందుకు త్వరగా అనుమతి వస్తుందని మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు పరిధిలో ఉన్న1.43 కోట్ల కుటుంబాలకు.. ప్రతి కుటుంబం తరుపున రూ.2500 వరకూ ప్రీమియం చెల్లించి ఆరోగ్య బీమా అమలు చేయనున్నట్లు మంత్రి వివరించారు. ఇదే విషయాన్ని టీడీపీ ఎక్స్ వేదికగా వెల్లడించింది.

# అభిమానుల మృతి... పరిహారం ప్రకటించిన పవన్ కల్యాణ్... రామ్ చరణ్

మొదటి పేజి తరువాయి

ప్రమాదం జరిగిన కాకినాడ-రాజమండ్రి రోడ్డును గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. పాడైపోయిన రోడ్డును కొంతకాలంగా బాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుకలో పాల్గొని తిరిగి ఇళ్లకు వెళుతున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ, తోకాడ చరణ్ ప్రమాదవశాత్తు మృతిచెందడం బాధించిందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు జనసేనాని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇళ్లకు సురక్షితంగా వెళ్లాలని ఈవెంట్‌లో ఒకటికి రెండుసార్లు తాను చెప్పినట్లు పవన్ గుర్తు చేశారు. ఈ ప్రమాదం తనను ఎంతో బాధించిందన్నారు. జనసేన తరఫున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించిన డిప్యూటీ సీఎం... ప్రభుత్వం తరఫున కూడా తగిన సహాయం అందించే ఏర్పాట్లు చేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు. అలాగే ఇక నుంచి పిఠాపురం నియోజకవర్గ పర్యటనలకు ఏడీబీ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.



### అభిమానుల మృతిపై రామ్ చరణ్ ప్రగాఢ సంతాపం... మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల ఆర్థిక సాయం

అభిమానుల మృతి విషయం తెలుసుకున్న రామ్ చరణ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆ ఘటన గురించి తెలిసిన వెంటనే అభిమానుల ఇంటికి సన్నిహితులతో పాటు తన మనుషులను పంపించి ధైర్యం చెప్పించారు. మృతుల కుటుంబాలకు చెరో రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. హీరో రామ్ చరణ్ మాట్లాడుతూ... "ఈవెంట్ దగ్గరకు వచ్చిన అభిమానులు సురక్షితంగా ఇంటికి వెళ్లాలని కోరుకుంటాం. మన ఏపీ డిప్యూటీ సీఎం, బాబాయి పవన్ కల్యాణ్ కోరుకునేది కూడా అదే. ఇటువంటి ఘటన జరగడం దురదృష్టకరం. అభిమానుల కుటుంబాలు ఎంత బాధపడతాయో అర్థం చేసుకోగలను. నాకూ అంతే బాధగా ఉంది. అభిమానుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియస్తున్నాను" అని అన్నారు. ఇక ఇప్పటికే మృతుల కుటుంబాలకు నిర్మాత దిల్ రాజు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిహారం ప్రకటించిన విషయం తెలిసిందే. దిల్ రాజు చెరో రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించగా... పవన్ కూడా రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. అలాగే ప్రభుత్వం తరఫున కూడా తగిన సహాయం అందించే ఏర్పాట్లు చేయాలని తన కార్యాలయ అధికారులను జనసేనాని ఆదేశించారు.

# స్వర్ణ కుప్పం విజన్-2029

మొదటి పేజి తరువాయి

ప్రతి ఇంటికీ సురక్షిత నీరు, ఎలక్ట్రికల్ సైకిళ్లు పంపిణీ, డ్వాక్రా మహిళలకు ప్రోత్సాహకాలు అందించి కుప్పం నియోజకవర్గాన్ని మోడ్రన్, టూరిజం హబ్ గా తయారు చేయడం వంటి నిర్దిష్ట ప్రణాళికతో స్వర్ణ కుప్పం విజన్ %-% 2029 రూపొందించామని అన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంస పాలన జరిగింది. వ్యవస్థలను భ్రష్టుపట్టించారు. ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. ఎవరినీ స్వేచ్ఛగా మాట్లాడనివ్వలేదు. ప్రజలను అణిచివేశారు. వారికి మంచి చేయాలనే ఆలోచన లేదు . రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పట్టాలంటే వైసీపీని ఓడించాలని నేనూ, నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్ ఇచ్చిన పిలుపుకు మీరు స్పందించి బ్రహ్మరథం పట్టారు. నేను సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేశాను. పదేళ్లు ప్రతిపక్షనేతగా పనిచేశాను. రాజకీయాలంటే ఆషామాషీగా తీసుకోకుండా పబ్లిక్ పాలసీ తీసుకొస్తే చరిత్ర తిరగరాయొచ్చుని భావించాను. అదే అమలు చేసి అద్భుత ఫలితాలు సాధించాను. ఒక సమర్థ నాయకుడు ఉంటే ఏదైనా సాధ్యమని నిరూపించిన పార్టీ తెలుగుదేశమే. ద్రవిడ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్ దే. దురదృష్టవశాత్తు దేవాలయం లాంటి యూనివర్సిటీలను కూడా రాజకీయ పునరావాస కేంద్రాలుగా వైసీపీ వాడుకుంది. వర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటాము. నేను నాడు విజన్-2020 అని నినాదం ఇస్తే కొంతమంది హేళన చేశారు. 1995లో నేను సీఎంగా ఉన్నప్పుడు సైబరాబాద్ ప్రాంతమంతా రాళ్లు, రప్పలు. అక్కడ ఐటీని అభివృద్ధి చేసేందుకు హై టెక్ సిటీ నిర్మించాను. ప్రపంచంలోనే ఐటీ సిటీగా హైదరాబాద్ తయారవుతుందని ఆనాడే చెప్పాను. నాడు టీడీపీ హయాంలో వేసిన పునాది కారణంగా తలసరి ఆదాయంలో నేడు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. కష్టపడి పనిచేస్తే సాధించలేనిదేమీ లేదు. మనమంతా సమిష్టిగా పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు. మహాత్ముడు స్వాతంత్ర్యం సాధించారు. పేద కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ రాజ్యాంగం రాశారు. మన తెలుగుబిడ్డ పీవీ. నరసింహారావు ప్రధానిగా దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్తాము. రాష్ట్రంలో నీటి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. జూన్ లోగా హంద్రినీవా జలాలను పాలారు వాగుకు తీసుకొస్తా. ఈ వాగుపై చెక్ డ్యామ్ కూడా నిర్మిస్తా. నీటి భద్రత, కరవు నివారణ కోసం గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లేందుకు ప్రణాళిక రూపొందించాం. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మార్చడంతో పాటు ఖర్చు తగ్గించే విధానాలపై దృష్టి పెట్టాను. స్వర్ణాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృతంగా తీసుకెళ్తున్నాము. భవిష్యత్ లో డీప్ టెక్నాలజీ దే హవా. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి 150 సేవలు అందించబోతున్నాము. దక్షిణ భారతదేశంలో సంవత్సరాల తరబడి జనాభా పెరుగుదల రేటు క్షీణించడం ఆందోళన కలిగిస్తోంది. ఏపీ జనాభా గ్రోత్ రేట్ 1.5 % .దక్షణ కొరియా .5% గా ఉంది. దీనిపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం ద్రవిడ యూనివర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానమిచ్చి కుప్పం అభివృద్ధికి తీసుకుంటున్న ప్రణాళికలను వివరించారు.

# త్వరలోనే భారత్‌లోబుల్లెట్ ట్రైన్..

మొదటి పేజి తరువాయి



ప్రధాని మోదీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డుకు అత్యంత సమీపంలో చర్లపల్లి ఉంది. రాష్ట్ర ప్రగతిలో ఇది అత్యంత కీలకంగా మారబోతోందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. సోలార్ స్టేషన్‌గా దీన్ని అభివృద్ధి చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా చర్లపల్లి లాంటి స్టేషన్లు అవసరమన్నారు. చర్లపల్లి టెర్మినల్‌తో సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుందని మోదీ వివరించారు.. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళు _న్నామని..రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతీ రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి జరుగుతోందని.. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యమని.. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందన్నారు. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టామని.. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుందని తెలిపారు. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి కొన్ని విజ్ఞప్తులు చేశారు. చర్లపల్లి స్టేషన్ తెలంగాణకు ఎంతో ప్రయోజనకరమన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ పనులు కూడా త్వరలో మొదలుపెట్టాలని కోరారు. మచిలీపట్నం పోర్ట్‌కు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మించడంతో పాటు తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు సీఎం రేవంత్. అంతే కాకుండా రీజనల్ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా రీజనల్ రింగ్ రైలు మంజూరు చేయాలని ప్రధానిని కోరారు.

### ఎన్నో ప్రత్యేకతలు..

చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు ప్రత్యేకతలు చాలానే ఉన్నాయి. ఇది హైదరాబాద్‌లో నాల్గో అతి పెద్ద రైల్వే స్టేషన్. ఎయిర్‌పోర్ట్‌ని తలపించేలా చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణం జరిగింది. 413 కోట్ల వ్యయంతో టెర్మినల్ నిర్మించారు. 9 ప్లాట్‌ఫామ్‌లు, 6 లిఫ్ట్‌లు, 7 ఎస్కలేటర్లు, 2 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ఉన్నాయి. అలాగే ప్రయాణికుల కోసం వెయిటింగ్ ఏసీ, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు సహా అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయి. దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే పరిధిలో ఈ అతిపెద్ద టెర్మినల్ నిర్మాణం జరిగింది. హైదరాబాద్‌లో వందేళ్ల తర్వాత మరో అతి పెద్ద రైల్వే స్టేషన్.. ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చింది. చర్లపల్లి రైల్వే టెర్మినల్ సిద్ధం కావడంతో.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్లపై భారం తగ్గనుంది. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రైల్వే సహాయమంత్రి సోమన్న, బండి సంజయ్, ఈటల రాజేందర్ సహా పలువురు నేతలు అధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా వర్చువల్‌గా హాజరయ్యారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మార్వో ఎస్సై





వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ ప్రజల మనలను పొందుతున ప్రజాపక్షం దినపత్రిక 2025 క్యాలెండర్ ను వలిగొండ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ప్రజాపక్షం వలిగొండ రిపోర్టర్ బొడిగె సుదర్శన్ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వలిగొండ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,వలిగొండ ఎస్ఐ యుగంధర్ గౌడ్ విచ్చేసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజలపక్షం నినాదంతో ప్రజాపక్షం దినపత్రిక విజయవంతంగా ప్రజల గొంతుకును వినిపిస్తుందని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ నిరంతరం ప్రజా సమస్యలనూ అధికారుల దృష్టికి తీసుకొస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్ , బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి,మాత్స్యగిరి దేవస్థానం ధర్మకర్త ఈతాప రాములు ,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య ,మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎలిమినేటి సత్యనారాయణ,మాత్స్యగిరి దేవస్థానం మాజీ ధర్మకర్త చీకటిమల్ల హరిబాబు, బిఆర్ఎస్ నాయకులు పలుసం రాజు గౌడ్ , ఎదురుగట్ల రాములు,కళ్లెం మారయ్య, మల్లేషం,ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీ ఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో టి ఎస్ యు టి ఎఫ్ క్యాలెండర్ ను మండల విద్యాధికారి ఎస్ భాస్కర్ చేతుల మీదుగా నూతన సంవత్సరము 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు మండల అధ్యక్షులు సుర్కంటి అనిత, ప్రధానకార్యర్శి నాగిళ్ళ వెంకటేశ్వర్లు ఉపాదక్షులు కనకదుర్గ, ఎ శ్రీనివాస్ కోశాధికారి టి.భిక్షపతి నాయకులు కే సైదారెడ్డీ, పి లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ లో క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మార్వో ఎస్సై





వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం నాడు మరో కిరణాలు 2025 క్యాలెండర్ ని స్థానిక తాసిల్దార్ పి శ్రీనివాస రెడ్డి, ఎస్సై యుగంధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా క్యాలెండర్ ను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలతో పాటు ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కై తీసుకునే నియమ నిబంధనలు ఉత్తర్వులను చేరవేసేందుకు మరో కిరణాలు జర్నలిస్టులు నిత్యం వారధిగా పనిచేస్తున్నారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవధ్యక్షుడు మరగొని శ్రీనివాస్ గౌడ్,బిసి సంఘ అధ్యక్షుడు సాయిని యాదగిరి,ఇతప రాములు,కళ్లెం మరయ్య, జోగు అంజయ్య,పల్సమ్ రాజు గౌడ్, మూతె మల్లేశం,మోతె వెంకటేష్,వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పై మల్లన్న స్వామి ఆశీస్సులు ఉండాలి: నీలం మధు ముదిరాజ్

### పటాన్చెరు మండలం పోచారం గ్రామంలో జరుగుతున్న మల్లికార్జున స్వామి ఉత్సవాలలో నీలం మధు పాల్గొని ప్రత్యేక పూజలు





పటాన్చెరు, (శుభోదయం న్యూస్): మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భిక్షపతి,కిష్టయ్య, నాగభూషణం,మల్లేష్,సత్తయ్య, దేవరాజ్,రవి,భద్రయ్య, నవీన్,మధు, ప్రవీణ్,జాతర నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్, శతాబ్ది క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ

### వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ సురభి శ్రీధర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్): కుట్టు మిషన్ పంపిణీ గోదావరి ఖని. గోదావరిఖని ప్రాంతానికి చెందిన కె. సునీతకు లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని, శతాబ్ది క్లబ్ సహకారంతో,డిస్టిక్ గవర్నర్ లయన్ ఎన్. వి.రావు, శతాబ్ది క్లబ్ అధ్యక్షుడు లయన్ సిహెచ్ . కిషన్ రావు, కోశాధికారి లయన్ ఓల్లల. సురేష్ కుమార్ చేతుల మీదుగా కుట్టీ మీషన్ ఇవ్వడం జరిగింది. అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని, దశాబ్ది క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నాయి అని. వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎన్నో కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నాయి అని అన్నారు. శతాబ్ది క్లబ్ అధ్యక్షుడు కిషన్ రావు ను అడగగానే స్పందించి తమ క్లబ్ లయన్ సభ్యుల సహకారంతో డిస్టిక్ గవర్నర్ చేతుల మీదుగా మిషన్ ఇచ్చినందుకుగాను వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు శతాబ్ది క్లబ్ సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది క్లబ్ లయన్ సభ్యులు ముకుంద రెడ్డి, మహేందర్ గౌడ్, బాలసాని స్వామి గౌడ్, ఓం ప్రకాష్, అమరేశ్వర్, సురేందర్ రెడ్డి, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మల కుంట గ్రామంలోని సర్వే నెంబర్ 30లో ప్రభుత్వ భూమి కబ్జా

అమీన్పూర్, (శుభోదయం న్యూస్): అమీన్పూర్ మండలం సుల్తాన్పూర్ గ్రామ పరిధిలో గల బొమ్మలకుంట గ్రామానికి సంబంధించిన సర్వే నంబర్ 30లో గల ప్రభుత్వ భూమిని కొందరు భూకబ్జాదారులు కబ్జాకు గురిచేస్తురని బొమ్మలకుంట గ్రామస్తులు మా దృష్టికి తీసుకొచ్చారు అందులో భాగంగా అమీన్పూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బొమ్మల కుంట గ్రామ ప్రజలను మరియు పక్కన గ్రామాల ప్రజలతో కలిసి ఆక్రమణకు గురవుతున్న 30వ. సర్వే నంబర్ స్థలాన్ని సందర్శించడం జరిగింది. అక్కడ పోయి చూస్తే చాలా పెద్ద ఎత్తున అక్రమాలకు గురవుతుందని అర్థమయింది. గత మూడు నాలుగు నెలలలోనే రోడ్లు వేసి ప్లాట్లు చేయడం ఎలక్ట్రిసిటీ స్తంభాలు వేయడం ట్రాన్స్ఫారం పెట్టడం మరియు అన్న మతస్థుల ప్రార్ధన మందిరాలు నిర్మించడం ఇవన్నీ చూస్తుంటే అసలు ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి మా బొమ్మలకుంట గ్రామం హైదరాబాద్కు కూత వేటు దూరంలో ఉన్న ఈ యొక్క ప్రభుత్వ భూమిని ఈ రకంగా కబ్జా చేయొచ్చా అనే విధంగా ఆశ్చర్య పోవడం జరిగింది మాకు మేము వెంటనే అమీన్పూర్ తాసిల్దార్ ఆఫీసు వెళ్లి మేమందరం తాసిల్దార్ కి లిఖితపూర్వకంగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ యొక్క ప్రభుత్వ భూమిలో చేస్తున్న అక్రమ కట్టడాలను అన్యమతస్తుల మందిరాలను వెంటనే తొలగించాలని తాసిల్దార్ కి







విన్నపింపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ ప్రాంతానికి సంబంధించిన కొన్ని వందల ఎకరాల ప్రభుత్వ భూమిని తీసుకొని మెడికల్ డివైజర్ పార్క్ అని ఏర్పాటుచేసి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడడం జరిగింది. కానీ ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం ఎన్నో మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పుడు చూస్తే వారే వెంటుండి ఈ యొక్క ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారికి సహకరిస్తున్నట్టు అనిపిస్తుంది ఎందుకంటే హైదరాబాద్ రింగురోడుకు కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ భూమిని భూ కబ్జా అక్రమార్కులు ఆక్రమిస్తున్నారు. ఇదంతా ఉన్నత ప్రభుత్వ అధికారులకు కనిపిస్తలేవా అని నేను అడుగుతున్నాను అంతేకాకుండా బొమ్మలకుంట గ్రామానికి ఏదైతే 242 ఎకరాలకు ఓఆర్సీలు ఉన్నవారు చిన్న రూము కట్టుకుందామంటే పర్మిషన్ దొరకని స్థితి కానీ కొందరు బడా నాయకులకు ఎలా పర్మిషన్లు వస్తున్నాయి ఇంటి నెంబర్ ఎలా వస్తున్నాయో అర్థం కాని పరిస్థితి ఉందని అన్నారు. దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు దీనిపైన స్పందించి అతి తొందరలోనే ఈ యొక్క ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అధికారులు స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నాను. అంతేకాకుండా ఇక్కడ నిర్వహించిన అక్రమ కట్టడాలను అతి తొందరలో తొలగించాలని కోరుచున్నాము లేని ఎడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున దీనిపైన ఉద్యమిస్తామని అన్నారు. అంతే కాకుండా జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని భారతీయ జనతా పార్టీ తరఫున తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు అంజి రెడ్డి, సతీష్ కుమార్, మండల శాఖ నాయకులు మండల ఉపాధ్యక్షులు ఏర్పుల శ్రీహరి, మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్,మండల యువమోర్చా అధ్యక్షులు ముత్యాల వెంకటేష్, బిజెపి మండల సెక్రెటరీలు శ్రీధర్ రెడ్డి, రాకేష్వ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వీరాంజనేయులు, యువ మోర్చా వైస్ ప్రెసిడెంట్ కోటం సాయికుమార్ యాదవ్, బొమ్మలకుంట బూత్ అధ్యక్షులు దేవేందర్ సింగ్, పటేల్ గూడా భూత్ అధ్యక్షులు చిన్న రొయ్యల శ్రీనివాస్ ముదిరాజ్, రఘునందన్,రంజిత్, వడిగపల్లి భూత్ అధ్యక్షులు రాజశేఖర్ ముదిరాజ్, కృష్ణారెడ్డిపేట అధ్యక్షులు నాగేంద్రబాబు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ గారి ఆధ్వర్యంలో హైదరాబాద్లోని కార్మిక కమిషనర్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వ కనీస వేతన సలహా మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమంలో కార్మిక ప్రతినిది సభ్యులు, మరియు యాజమాన్య ప్రతినిధి సభ్యులు , స్వతంత్ర సభ్యులు , ఐఎల్ఓ మెంబర్స్ పాల్గొన్నారు . అనంతరం కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ గారు మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతనాలు పెరగక కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కోటీ 25 లక్షల మంది కార్మికుల కి సంబంధించిన కనీస వేతనాలు అటు యాజమాన్యాలకి మరియు కార్మికులకి ఆమోదయోగ్యంగా ఉండేలా శాస్త్రీయపరంగా కార్మికుల వేతనాలు అతి తక్కువ సమయంలో పెంచి అమలు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. కార్మిక ప్రతినిధి సభ్యులు మరియు యాజమాన్య ప్రతినిధి సభ్యులు ఇతర సభ్యులకు కూడా ఏకగ్రీవంగా కార్మికుల కనీస వేతనాలు అతి త్వరలో పెంచేలాగా పూర్తి సహకారం అందిస్తామని చైర్మన్ గారికి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ గంగాధర్ , కనీస వేతన మండలి సెక్రటరీ శ్యాంసుందర్ జాజు , కార్మిక ప్రతినిధి సభ్యులు ఈ యారం పిచ్చిరెడ్డి ,ఎస్ నరసింహారెడ్డి ,ఎండి యూసఫ్ రాజు ముదిరాజు, శ్రీనివాస్ రెడ్డి , యాజమాన్య ప్రతినిధి సభ్యులుగా మీలా జయదేవ్ , నర్రా రవికుమార్, బాసని చంద్రప్రకాష్ , స్వతంత్ర సభ్యులుగా ప్రొఫెసర్ సి రవి మరియు ప్రొఫెసర్ వాసంతి సభ్యులు రంజిత్ ప్రకాష్ పాల్గొన్నారు .అనంతరం వారి వారి కార్యకర్తలు వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు సభ్యులు మాట్లాడుతూ వారి నియామకం పట్ల కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు వారి ప్రతినిధులకి ధన్యవాదాలు తెలియజేశారు .

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ చిత్రపటానికి పాలాభిషేకం

### స్థానిక ప్రధాన చౌరస్తాలో యువజన కాంగ్రెస్ కార్పోరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో



గోదావరిఖనిటౌన్ రిపోర్టర్- సురేష్,శుభోదయం న్యూస్) రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ భూములన్నింటికి ఎకరాకు 12 వెయ్యిల రూపాయలు చొప్పున రైతు భరోసా పథకం, అలాగే వ్యవసాయ భూములు లేని రైతులకు సంవత్సరానికి 12వేల రూపాయల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సహాయం చేయాలని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించిన ప్రియతమ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రి వర్యులు శ్రీధర్ బాబు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ చిత్రపటానికి పాలాభిషేకం మరియు స్వీట్ల పంపిణీనిర్వహించారు.అనంతరం నాయకులు





మాదరబోయిన రవికుమార్, దిటి బాలరాజు, మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నాము.ఈ పథకాలన్నీ జనవరి 26 వ తేదీ రిపబ్లిక్ దినోత్సవం నుంచి ప్రారంభమవుతాయి. ఆరోజుకు ఒక ప్రత్యేకత ఉంది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 26 నుంచి ఈ పథకాలన్నింటినీ అమలు చేయాలనినిర్ణయించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాతపల్లి ఎల్లయ్య, కొలిపాక సుజాతా, బొమ్మక రాజేష్, గట్ల రమేష్, కొప్పుల శంకర్, నాయన ఓదెలు, చుక్కల శ్రీనివాస్, యుగంధర్, సింహాచలం, దాసరి విజయ్, ఆడెపు దశరథం, నజీముద్దీన్,గడ్డం శ్రీనివాస్, మాలెం మధు, బుర్ల శ్రీనివాస్, ఎండి గఫూర్, బాబు మియా, కూడుదల శివ, వెంకటరమణ, మద్దెల శ్రీనివాస్, పూసల శ్రీనివాస్, సది, అల్లి శంకర్, గౌస్ బాయ్, ఆవిద్, నాంపల్లి, దొంతుల కిరణ్, శోభ, శారద, రజిత, కనక లక్ష్మి, సుజాత, పాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరీంనగర్ లో జరగబోయే డీ జె ఎఫ్ మహాసభను విజయవంతం చేయండి

### రామగుండం డి జె ఎఫ్ మున్సిపల్ అధ్యక్షులు మామిడి స్వామి



గోదావరిఖనిటౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) కరీంనగర్ లో పదవ తారీకు రోజున డీ జే ఎఫ్ సంస్థ స్థాపించి నాలుగు వసంతాలు పూర్తిచేసుకుని ఐదవ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా కరీంనగర్ లో10 వ తేదీన జరగబోయే జాతీయ మహాసభ లో పాల్గొంటున్నా జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి మరియు రాష్ట్ర అధ్యక్షులు ఎం.వెంకట్ గార్లు పాల్గొంటున్నారు అన్ని జిల్లాల అధ్యక్షులు మరియు మున్సిపల్ అధ్యక్షులు డి జె ఎఫ్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని డీ జే ఎఫ్ మున్సిపల్ అధ్యక్షులు మామిడి స్వామి,ప్రధాన కార్యదర్శి కన్నూరు జేష్ కుమార్ కోరారు.

## వాయిస్ ఆఫ్ హైదరాబాద్ 2025 పోస్టర్ విడుదల



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సిబిఐటి యొక్క సర్వీస్ క్లబ్ అయిన చైతన్య స్పందన, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈవెంట్ 'వాయిస్ ఆఫ్ హైదరాబాద్ 2025' పాటల పోటీ మరియు నిధుల సమీకరణ కోసం అధికారికంగా ఈ రోజు తన పోస్టర్ను విడుదల చేసింది. ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను మరింత మంది కి తెలుసుకొనేందుకు ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎ. వాణి మరియు డాక్టర్ పి.కౌస్తుభ, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ జి.ఎన్.ఆర్. ప్రసాద్లు పాల్గొన్నారు. ఒక మంచి కారణానికి మద్దతు ఇస్తూనే సంగీత ప్రతిభను కీర్తిస్తూ, వాయిస్ ఆఫ్ హైదరాబాద్ చైతన్య స్పందన యొక్క భవిష్యత్తు సమాజ సేవా కార్యక్రమాలకు ఆజ్యం పోసేందుకు నిధులను సేకరిస్తుంది, ఈ క్లబ్ యొక్క ప్రాముఖ్యత సంవత్సరానికి పెరుగుతూనే వుందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీ ప్రైజ్ రూ. 40,000/- ఉందని మరియు , రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 350/- గా నిర్ణయించినట్టు తెలిపారు. ఈ ఈవెంట్ నాలుగు రౌండ్స్ వుంటాయిని తెలిపారు. రౌండ్ 1 (ఆన్లైన్): జనవరి 3, 2025 – జనవరి 17, 2025 రౌండ్ 2 (ఆఫ్లైన్): ఫిబ్రవరి 1 2, 2025 రౌండ్ 3 (సెమీ-ఫైనల్, ఆఫ్లైన్): ఫిబ్రవరి 9, 2025 రౌండ్ 4 (చివరి, ఆఫ్లైన్): ఫిబ్రవరి 15, 2025పాల్గొనేవారు రెండు విభాగాలలో పోటీపడతారు: జూనియర్లు (14 ఏళ్లలోపు) మరియు సీనియర్లు (14 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ), పాట ఎంపికపై భాషా పరిమితులు లేకుండా, విభిన్న ప్రతిభను వెలిగించటానికి ఒక కలుపుకొని ఉన్న వేదికను అందిస్తోంది.మరింత సమాచారం కోసం మీరు అధికారిక చైతన్య స్పందన మరియు వాయిస్ ఆఫ్ హైదరాబాద్ ఇన్స్టాగ్రామ్ పేజీలను కూడా అనుసరించవచ్చు. ప్రిన్సిపాల్ డా.సి.వి.నరసింహులుకు అండగా నిలిచినందుకు క్లబ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## వనం వజ్రమ్మ మృతికి సిపిఎం సంతాపం



మోత్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): సోమవారం పాటిమట్ల గ్రామంలో కీర్తిశేషులు వనం విశ్వనాదం గారి సతీమణి, వనం శాంతి కుమార్ గారి మాతృమూర్తి వనం వజ్రమ్మ గారి మృతదేహంపై సిపిఎం పార్టీ మోత్కూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్ర జెండా కప్పి నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమాలలో కామ్రేడ్ వనం విశ్వనాదం గారితో పాటు అనేక ఉద్యమాలలో వజ్రమ్మ సహకారం అందించారని,పాటిమట్ల, కంచనపల్లి ఉమ్మడి గ్రామ పంచాయితీలో వార్డు సభ్యులుగా మూడు సార్లు ఎన్నిక కావడంతో పాటు,పాటిమట్ల గ్రామంలో ఆర్ ఎం పి డాక్టర్ గా ప్రజలకు ప్రాథమిక చికిత్స ద్వారా సేవలందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చేడె చంద్రయ్య, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు,సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి,మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, రాచకొండ కనకయ్య,మెతుకు అంజయ్య,పిట్టల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు

## నేడు గుమ్మడిదల మండల కేంద్రంలోని నిరసన కార్యక్రమం



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): నేడు మంగళవారం రోజున ఉదయం 9 గంటలకు రైతు భరోసా సంవత్సరానికి 15 వేలు ఇస్తా అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రైతులకు 12 వేలు ఇస్తునందుకు ఈ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు మోసం చేస్తున్న సందర్భంగా గుమ్మడిదల మండల కేంద్రం చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్నీ చేపడుతున్నాము. గుమ్మడిదల మండలంలోని అన్ని గ్రామలా రైతులు, నాయకులు, మాజీ సర్పంచ్ లు, మాజీ వార్డ్ సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, అన్ని సంఘాల అధ్యక్షులు, చైర్మన్ లు , గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు కార్యకర్తలు అందరూ తప్పకుండా సమయానికి వచ్చి ఈ యొక్క నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మా యొక్క మనవి. గుమ్మడిదల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్) :: రైతు భరోసాలో కుదింపు రైతాంగానికి తీరని ద్రోహం అని తెలంగాణ రైతాంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎలక్షన్ల ముందు రైతులకు రైతు భరోసా సాయం కింద ఎకరాకు 15,000 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఎకరాకు 12,000 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమేనని దుయ్యబట్టారు. తెలంగాణ రైతాంగం ఈ ద్రోహాన్ని క్షమించదని స్పష్టం చేశారు.మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు భువనగిరి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశానుసారం పట్టణ కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్,వంగాల వెంకన్న గౌడ్,డేగల పాండు,పనుమటి మమతా నరేందర్ రెడ్డి, మద్దెల మంజుల, పిఎసిఎస్ అధ్యక్షుడు సురకంటివెంకటరెడ్డి,కొమురెల్లి సంజీవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్, కొమురెల్లి బాలకృష్ణారెడ్డి, రమేష్ బుడిగలింగస్వామి, గంగాధారి ఆశయ్య,రామచందర్, మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రత్యేక నిధులతో బొరు మోటారు వేయించిన కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజిపూర్ గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక నిధులతో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో బొరు మోటారు వేయించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఎన్నో రోజులుగా నీటి సమస్య ఉంది. అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించి ఎమ్మెల్యే కృషి ద్వారా తమకు నీటి సమస్య పరిష్కారం చేసినందుకు గాను గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా గౌడ్, మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ సొసైటీ చైర్మన్ బొండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి,సంజీవ్ రెడ్డి ,వెల్లుట్ల సంతోష్,అల్మాజిపూర్ సర్పంచ్ మాధవి దత్తు,గ్రామ కమిటీ అధ్యక్షుడు హన్మంతు,చిరంజీవి, ముతయ్య,పాశం రాంరెడ్డి,అమర్ గౌడ్,నర్సింహారెడ్డి, భూమ్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,అంజయ్య,కోర్న సాయిలు, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పటాన్చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం



మహిపాల్ రెడ్డి. నిరుపేదలకు సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాన్ని వర్తింప చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ చలపతిరావు, ఎంపీడీవో యాదగిరి, డి ఈ రవీందర్, ఏఈ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణుల అవస్థలు

### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ జిల్లా వైద్యాధికారి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి





రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) : గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఆపరేషన్ ద్వారా ప్రసవం అయిన గర్భిణులు అనేక అవస్తలు పడాల్సి వస్తుందని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్న ఉద్దేశ్యంతో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో స్థానికంగా పట్టణ ప్రాంతాని చెందిన వారే కాకుండా చుట్టూ పక్కల ప్రాంతాల నుంచి ఎంతో మంది గర్భిణులు ప్రసవ సమయంలో ఆసుపత్రిలో అడ్మిట్ అవుతున్నారని తెలిపారు. కొందరికి సాదారణ ప్రసవం కాగా, మరికొందరికి ఆపరేషన్ ద్వారా ప్రసవం చేయాల్సిన పరిస్థితుల్లో వైద్యులు ఆపరేషన్లు చేసిన అనంతరం కుట్లు వేసే సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం కారణంగా కుట్లు సరిగ్గా మానక గర్భిణులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. అయితే కొంత మంది గర్భిణులకు ఆపరేషన్ అనంతరం కుట్లు సరిగ్గా మానక ఒకటికి రెండు సార్లు కుట్లు వేసిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయని తెలిపారు. కుట్లు వేసే క్రమంలలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా గర్భిణులు అవి సరిగ్గా మానక నరక యాతన అనుభవించాల్సి వస్తుందని తెలిపారు. అంతేగాకుండా మానక పోవడంతో రోజుల తరబడి గర్భిణులు ఆసుపత్రిలోనే ఉండే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులు వైద్యులు నిర్లక్ష్యంగా వేసే కుట్లు అవి సరిగ్గా మానక ఇబ్బందులు పడుతుండగా, కొంత మంది గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం దాల్చేందుకు సుముఖత చూపించకుండా ప్రైవేట్ ఆసుపత్రులను విక్రయించి ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు సైతం ఏర్పడుతున్నాయని తెలిపారు. అంతేగాకుండా ఆసుపత్రిలో అందించే మందులు సైతం పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు, ఇతర సిబ్బందితో ఎన్నో సమీక్ష సమావేశాలు నిర్వహించినా కూడా వైద్యులు నిర్లక్ష్యం వహించడంతో కేవలం గర్భిణు కాకుండా ఇతర వైద్య సేవల కోసం ఆసుపత్రికి వచ్చే ఎంతోమంది పేషెంట్లు ఇబ్బంది పడుతున్నారని ప్రజలందరూ చర్చించుకుంటున్నారని, దాదాపుగా మూడు, నాలుగు జిల్లాల నుండి మెరుగైన వైద్యం కోసం ఇక్కడికి వస్తే డాక్టర్లు సరైన సమయంలో అందుబాటులో ఉండకపోవడం వల్ల వైద్యం కొరకు ఎంతో మంది కరీంనగర్, హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్తూ ఉన్న క్రమంలో మార్గ మధ్యంలోనే చనిపోయిన ఘటనలు కూడా అనేకమున్నాయని ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యంపై జిల్లా వైద్యాధికారి స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా వైద్యాధికారి క్షేత్ర స్థాయిలో ఆసుపత్రిని సందర్శించి నిర్లక్ష్యం వహించే వైద్యుల పట్ల తగిన చర్యలు తీసుకుంటే ఇలాంటివి పునరావృతం కాకుండా ఉంటాయని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆసుపత్రిలో రోగులకు ఎదురవుతున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ విజ్ఞప్తి చేశారు.

## పోచారం గ్రామంలో ఏర్పాటుచేసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న పటాన్చెరు ఎమ్మెల్యే



పటాన్చెరు (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల పరిధిలోని పోచారం గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం, జాతర మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసనసభ్యులు



గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు. తదునంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దంపతులకు పూలదండ వేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూపకు ఘన సన్మానం




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జనవరి-06: పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూపను పెద్దపల్లి ఎంఆర్పిఎస్ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈర్ల స్వరూప మాట్లాడుతూ.. పెద్దపల్లిలో దళిత సంఘాలు సన్మానించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నాకు ఈ అవకాశాన్ని కల్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావుకి మరియు నాకు సన్మాన కార్యక్రమం నిర్వహించిన దళిత సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఫిబ్రవరి 7వ తేదీన మంద కృష్ణ మాదిగ నిర్వహించబోయే సభను విజయవంతం చేయాలని తనవంతుగా ఎమ్మార్పీఎస్ నాయకులకు మద్దతు తెలియజేస్తూ వర్గీకరణకు పెద్దపల్లి జిల్లా నుండి మద్దతు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కల్వల మల్లేష్, తాండ్ర శ్రీనివాస్. మాటూరి దుర్గయ్య. కుమ్మరి ముఖేష్.కలువల రవి. అరికిళ్ల లక్ష్మణ్. కాంపల్లి అశోక్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):-ఎల్లారెడ్డి మండల కేంద్రంలో లక్ష్మాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద వచ్చినటువంటి నిధులతో 5 లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఇక్కడ సిసి రోడ్డు పనులను లక్ష్మాపూర్ గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు, ఎల్లారెడ్డి మండల నాయకులు, సీనియర్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఎమ్మెల్యే ఐదు లక్షల సిసి రోడ్డు ఇచ్చినందుకుగాను ఎమ్మెల్యే గారికి లక్ష్మాపూర్ గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సి.ఎం. కప్ 2024 కు రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో లో పాల్గొన్న గాయత్రి విద్యానికేతన్ విద్యార్థినీ




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్): పల్లెల నుండి ప్రపంచ స్థాయి వరకు ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన కరాటే సెలక్షన్లో పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి విద్యానికేతన్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని డి. స్ఫూర్తి జిల్లాలో సెలెక్ట్ అయి డిసెంబర్ 30 నుండి జనవరి 2వ తేదీ వరకు హైదరాబాద్ యూసుఫ్ గూడా, లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొని, ప్రశంస పత్రము పొందినట్లు కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు.డి.స్ఫూర్తి ని గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,కరస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవి. మరియు ప్రిన్సిపల్ విజయ్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## కాంగ్రెస్ అంటే మోసం దగా నయవంచన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జి దాసరిమనోహర్ రెడ్డి



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి. నియోజకవర్గంలోని అంబేద్కర్ చౌరస్తాలో పెద్దపెల్లి మాజీ శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి రైతుకి ఎకరానికి 15000 చెల్లించాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పదివేలు బిచ్చం అన్నరు.. మరిప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నదేమిటి. నువ్వు పెంచిన రెండు వేలు ఏమిటి. ముష్టి వేస్తున్నవా .తెలంగాణలో పెద్ద ఎత్తున రైతు సంక్షేమ పథకాలు అమలుచేసి కేసీఆర్ రైతుబంధుగా నిలిస్తే.. హామీలకు కోతపెడుతూ రేవంత్‌రెడ్డి రాబందుగా మారాడు. కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువైంది. రైతుభరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించి, 12 వేలకు కుదించడమంటే రైతులను నిలువునా వంచించడమే. స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటేందుకే రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఈ ద్రోహాన్ని రైతులు ఎప్పటికీ క్షమించరు అని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెం మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి ఎవరికి దక్కేను...?




ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్):సంక్రాంతికి మార్కెట్ యార్డు కమీటీల నియమకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడంతో , యర్రగొండ పాలెం మార్కెట్ యార్డు ఛైర్మన్ పీఠం కోసం పోరు కొనసాగుతోంది. నాలుగు తడవల చరిత్ర కలిగిన మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పదవి అధికార తెలుగుదేశం పార్టీలో సెగలు రాజేస్తోంది. ఉమ్మడి అసెంబ్లీ నియోజక వర్గం మార్కాపురం లో నుంచి విడిపోయిన తరువాత గత తెలుగు దేశం ప్రభుత్వం లో పాలపర్తి డెవిడ్ రాజు ఎంఎల్ఏ గా మార్కెట్ యార్డు ఏర్పాటుకు క్రృషిసల్పారు. మొట్టమొదటి యర్రగొండపాలెం మార్కెట్ యార్డు ఛైర్మన్ గా రాష్ట్రతెలుగుదేశం పార్టీ నాయకులు ,మాజీ త్రిసభ్యకమీటి సభ్యులు చేకూరి ఆంజనేయులు ప్రమాణ స్వీకారం తోప్రారంభం జరిగింది , మళ్ళీ ఇన్నెళ్ళకు ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీ లో ఈ సారి హోరా హోరి పోటీ కొనసాగుతోంది, మార్కెట్ యార్డ్ ఆరంభం నుంచి పలు దఫాలుగా ఛైర్మన్ గా యర్రగొండపాలెం మండలానికి చెందిన నేతలే కొనసాగుతూ వచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ 5 ఏళ్ళ కాలంలో ముగ్గరికి అవకాశం కల్పించారు , అయితే ఎస్సీ , యస్టీ ,బీసీలకు అవకాశం కల్పించకుండగా ఆముగ్గురు రెడ్డి సామాజీక వర్గానికి చెందిన నేతలనే కొనసాగించడం పై ఆనాటి మంత్రి పలు విమర్శలకు గురయ్యారు. ఇప్పటి వరకు మార్కెట్ కమిటీ రిజర్వేషన్ల ప్రకారం యర్రగొండపాలెం మార్కెట్ యార్డును ఓసీ జనరల్ గానే కొనసాగుతు వస్తుంది. అయితే కొత్త ప్రభుత్వంలో కూడ ఓసి జనరల్ గానే కొనసాగే అవకాశం ఉంది, దీంతో ఆశావహుల సంఖ్య రోజురోజుకి పెరుగుతోంది. యర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రతిపాదించిన వ్యక్తికే పదవి వరించడం ఖాయం, దాంట్లో రెండవ ప్రశ్నే లేదు, అయితే ఈసారి ఎన్నడు లేని విధంగా



కమ్మ, రెడ్డి కులం కార్డు తెరమీదకు వచ్చి నియోక వర్గంలో చర్చ జరుగుతుంది, నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రెడ్డి సామాజీక వర్గం వైపే మొగ్గ చూపుతున్నాడనే చర్చను కొందరు లేవదీస్తున్నారు , అయితే కమ్మ సామాజీక వర్గానికి చెందిన యర్రగొండపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య పేరు బలంగా వినిపిస్తుంది , ఆపేరుతో పాటు పుల్లలచెరువు మండలానికి చెందిన మరో ఇద్దరు రెడ్ల పేర్లు కూడ తెరమీద ప్రచారంలో ఉంది, నామినేటెడ్ పోస్టు కావడంతో పోటీ తీవ్రంగా ఉంది, దీనికి తోడు ఈసారి నియోజకవర్గంలో పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఒక్కరే చక్రం తిప్పుతుండటంతో ఎరిక్షన్ బాబు అనుచర గణం తమకే ఛైర్మన్ పీఠం దక్కుతుందని ధీమాగా ఉన్నారు, మరో వైపు ప్రముఖ వైద్యులు మన్నెరవీంధ్ర ఉన్నప్పటికి ఆయన రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవి కోసం తీవ్ర ప్రయత్నాల్లో ఉండటంతో నియోజక వర్గంలో ఎలాంటి జోక్యం చెసుకోవాడం లేదు , యర్రగొండపాలెం నియోజక వర్గంలో పట్టుకలగిన నాయకుడిగా పార్టీ అధిష్టానంలో పేరుగడించిన వ్యక్తిగా ఎక్కువ పేరుంది, అయితే ఆయనే పదవి అశిస్తూ ఉండటంతో నియోజక వర్గం పరిధిలో ఆయన అనుచరులు షేక్ జిలాని, వడ్లమూడి లింగయ్య సైతం ఈ పదవి పై కన్నెసి ఒత్తిడి తెస్తున్నప్పటికి ఆయన మాత్రం ఎలాంటి జోక్యం చేసుకోలేక పోతున్నారనే చర్చ సాగుతుంది, దీంతో ఇంచార్జికి పదవుల పందేరం చెయడం సులువుగా మారినప్పటికి ప్రధానంగా కమ్మ ,రెడ్డి ఇరు సామాజీక వర్గంలో పోటీ తీవ్రంగా మారడంతో ఎరిక్షన్ బాబుకు తల నొప్పిగా మారింది, యర్రగొండపాలెం మార్కెట్ యార్డు ఛైర్మన్ పీఠం కోసం ఇరు సామాజీక వర్గాలు హొరాహొరీకి దిగడంతో స్థానిక రాజకీయం రక్తికడుతోందిఅయితే ఇప్పటి వరకు ఓసీగా కొనసాగుతు వస్తున్నా యర్రగొండపాలెం మార్కెట్ యార్డు రిజర్వేషన్ మారడం ఖాయం అనే చర్చ కూడ జరుగుతుంది , ఒకవేళ రిజర్వేషన్ లో బీసీ గా మారితే ఛైర్మన్ పదవి కోసం కంచర్ల సత్యానారయణ గౌడ్ కాచుకొని ఉన్నట్లు తెలుస్తుంది. అదే యస్టీగా మారితే మంత్రునాయక్ రంగంలో ఉన్నట్లు పార్టీలో చర్చ జరుగుతుంది , దాంతో పాటు అశావాహుల సంఖ్య ఇంకా ఎక్కువగా పెరిగి పోటీ తీవ్రగా ఉండేఅస్కారం ఉంది , ఇప్పటికే నియోజక వర్గంలోని ఐదు మండలాలలోని నాయకులు పోటీలోకి దిగి ముఖ్యనేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. పార్టీలో సీనియర్ అయిన రాష్ట్ర బీసీవిభాగపు నాయకుడు నలగాటి మల్లిఖార్జున నాయుడు ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ బాబుకు తమ బయోడెటాను సమర్పించుకొని అద్రృష్టాన్ని పరిక్షించు కుంటున్నారు. మరి కొందరు మంత్రుల స్థాయిలో పైరవీలు చేస్తున్నారు , ఇంకొందరు ఒంగోలు పార్లమెంటు సభ్యులైన మాగుంట శ్రీనివాసారెడ్డి ద్వారాకూడ ప్రయత్నాలు చెస్తున్నట్లుగా జోరుగా ప్రచారం సాగుతుంది.

## నాటి విధ్వంసం చోట.. నేడు అభివృద్ధి పనులు

### వైసీపీ విధ్వంసకాండలో కూల్చివేయబడ్డ ఆర్చీ పునర్నిర్మాణ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే, ఎంపీ రాక



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : వైకాపా అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతి ఏటా విధ్వంసాలతో పరిపాలన సాగిందని రెంటచింతల మండల తెలుగుదేశం నేతలు విమర్శించారు. నాడు ఐదేళ్ల క్రితం వైకాపా దుండగుల దాడిలో కూల్చివేతకు గురైన స్థానిక పోలీస్ స్టేషన్ రోడ్ లోని ముఖద్వారం పునఃనిర్మాణం కార్యక్రమం సందర్భంగా సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెదేపా నేతలు మాట్లాడారు. వైసీపీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఏడాదీ విధ్వంసాలే అన్నట్లుగా అరాచక పాలన సాగిందని వ్యాఖ్యానించారు. నాడు పల్నాటి ప్రాంతంలో వైసీపీ మూకల హింసాత్మక ఘటనలతో పాటు రెంటచింతల లోని ముఖద్వారం కూల్చివేతతో పరాకాష్టకు చేరిందని, దీంతో గత ఎన్నికల్లో ప్రజల విశ్వాసం కోల్పోయి అప్రతిష్ట మూట కట్టుకుని నేడు ఆ పార్టీ పతనానికి చేరువలో ఉందన్నారు. వైసీపీ నాయకులు విధ్వంసం సృష్టించిన చోటు నుంచే నేడు నియోజకవర్గంలో



అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అభివృద్ధిలో పోటీ పడాలే కాని దాడులకు తెగపడటం అనాగరికమని గ్రహించిన ప్రజలు రాష్ట్రంలో విధ్వంస పాలనకు ముగింపు పలికి కూటమికి స్పష్టమైన మెజార్టీ ఇచ్చారన్నారు. వైసీపీ అరాచకానికి గుర్తుగా మిగిలిన ముఖద్వారం పునఃర్నిర్మాణం ప్రారంభోత్సవానికి ఈనెల ఏడో తేదీన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి రానున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ చపారపు అబ్బిరెడ్డి, మాజీ ఎంపీపీ సుమంత్ రెడ్డి, మాజీ పీహెచ్సీ ఛైర్మన్ బోడపాటి రామకృష్ణ, టౌన్ అధ్యక్షుడు మూలి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగునాడు ఉపాధ్యాయ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీ ని నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యాభివృద్ధికి బాధ్యతగా పనిచేయాలన్నారు. పాఠశాలలలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకుని మంచి విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా సూచించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎన్ యూఎస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మొక్కపాటి రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు యు పాపారావు, టి శ్రీనివాసరావు, ఇ అనిల్ రెడ్డి, కె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డి.వడ్డిపల్లిలో గ్రామ రెవెన్యూ సదస్సు



**వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులతో ప్రజలు రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించే వేదికలుగా ఉన్నాయని దక్కిలి మండల తహసిల్దార్ మోపూరు శ్రీనివాసులు మాట్లాడారు సోమవారం రెవెన్యూ సదస్సులు డి వడ్డిపల్లి దేవులపల్లి మాధవయ్య పాలెం చెర్లోపల్లి గ్రామాలలో నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ సమస్యలపై అర్జీలను అధికారులకు సమర్పించారు ప్రజలు సమర్పించే అర్జీలను గ్రీవెన్స్ వెబ్సైట్లో పొందుపరచి శాఖల వారీగా వాటిని పరిశీలించి తొందరగా పరిష్కారిస్తామన్నారు తహసీల్దార్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ మోపూరు శ్రీనివాసులు ఏ ఎస్ ఓ వెంకయ్య సర్వేర్ జగదీష్ కంప్యూటర్ ఆపరేటర్ భాస్కర్ పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ మరియు డి వడ్డీపల్లి గ్రామ సర్పంచ్ వేపమాను చెంచమ్మ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతమా వెంకటపతి పాపయ్య గారి ఈశ్వరయ్య టీ.సుధాకర్ బిజెపి నాయకులు బోసి నరసింహులు గ్రామప్రజలు స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.**

## ఉలవపాడు సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో...

### ఉచిత వైద్య శిబిరం : డా- రాజేష్ ఉప్పిరెట్ల



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):ఉలవపాడు సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మన ఉలవపాడు మండలం లోని అలగాయపాలెం గవర్నమెంట్ స్కూల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరం నందు డా-రాజేష్ ఉప్పిరెట్ల గారు (జనరల్, డయాబెటిక్ ,ఎమర్జెన్సీ వైద్య నిపుణులు) మరియు డా-సుస్మిత జోరపల్లి (కాన్పులు మరియు గర్భకోశ వ్యాధి నిపుణులు) పాల్గొని 100 మందికి పైగా రోగుల సమస్యలకు తగిన సలహాలు సూచనలు అందచేసారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు బీపీ,షుగర్ మరియు ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి ఉచితంగా తగిన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది.మా సరయూస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినందుకు అలగాయపాలెం ప్రజలకు మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ విధంగానే ప్రతి నెలలో రెండు సార్లు మన ఉలవపాడు మండల మారుమూల గ్రామాల నందు మా సరయూస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

## ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా వినతిపత్రం అందజేసిన..

### మాదిగ ఉద్యోగుల సమైక్య ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కత్తి ఐజాక్ మాదిగ





లింగసముద్రం, మండలం రిపోర్టర్ - సురేష్ (శుభోదయం న్యూస్): సోమవారం ఒంగోలులో జరిగినటువంటి ఏక సభ్య కమిషన్ శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా సీనియర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆఫీసులో ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన వినతి పత్రాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేలాదిమంది మాదిగ మాదిగ ఉపకులాలు మాదిగ ఉద్యోగ సంఘ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు వేలాదిమంది తరలి వెళ్లారు.గత కొన్ని సంవత్సరాలుగా మాదిగ మాదిగ ఉపకలాలు ఉద్యోగాల్లో వెనకబడిపోయారని జనాభా ప్రాతిపదికం కింద మా వాటా మాకు రావాలని మాదిగ సంఘాలు ఏక సభ్య కమిషన్ దగ్గర వాపోయారు. ఈ కార్యక్రమంలోలింగసముద్రం మండలం నుంచి కొంతమంది మాదిగ నాయకులు జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి అంగుళూరు కొండయ్య మాదిగ, మోహన్ మాదిగ, సురేష్ మాదిగ మాదిగ మండల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## 99 టీవీ నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం 99టీవీ ఆర్సీ ఇంచార్జి రాము ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ చేతులు మీదుగా నూతన సంవత్సరం క్యాలండర్ ను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో కందుకూరు జర్నలిస్ట్ మిత్రులు,ఉప్పుటూరి మాధవరావు,నాగభూషణం కే,కృష్ణ,చంద్రమౌళి,చైతన్య, ఆనంద్ మోహన్,సురేష్ కేశవరావు, రాజా,ధర్మయ్య,విశ్వనాద్,బా బురావు,శ్రీకాంత్,వంశీ యాసిన్ పాల్గున్నారు. ఈ సందర్బంగా సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ 99టీవీ ప్రేక్షకులకు యాజమాన్యం కీ అభినందనలు తెలియచేసారు. అనంతరం 99టీవీ జర్నలిస్ట్ రాము మాట్లాడుతూ కాలండర్ ఆవిష్కరణ చేసిన సబ్ కలెక్టర్ శ్రీ పూజతో పాటు జర్నలిస్ట్ మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## సేవా కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి





కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సేవా కార్యక్రమాలను నిరంతరం చేపడుతూనే ఉన్నారు. నెలరోజులకు ఒకసారి ఉచిత కంటి వైద్య శిబిరాలు, అలాగే మోకాళ్ళ కీళ్ళ మార్పిడి వైద్య శిబిరాలు, కాన్సర్ వైద్య శిబిరం ఇలా నిరంతరం కనిగిరి ప్రాంతంలో నిరంతరం వైద్య శిబిరాలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఎంతో ఖరీదైన వైద్య సేవలను కనిగిరి ప్రాంతం ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి వారికీ ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. స్తానిక అమరావతి గ్రౌండ్స్ లో సోమవారం జననీ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఒమేగా హాస్పిటల్స్ సహకారంతో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు.93 మంది పాల్గొనగా వీరందరికీ ఉచితంగా బీపీ , షుగర్, డిజిటల్ మేమోగ్రఫి, గర్భసంచి ముఖద్వార పరీక్షలువైద్య పరీక్షలు చేసిన ఒమేగా హాస్పిటల్స్ వైద్యులు శుభశ్రీ అండ్ స్టాఫ్పాల్గొన్న తెలుగు మహిళలు కరణం అరుణ, ధన లక్ష్మి, వాజీద బేగం, పార్వతి, దొరసాని, తులసి, షేక్ జంశీర్ అహ్మద్, షరీఫ్, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన నకిలీ సర్టిఫికెట్ పెన్షన్ దారులు ఏరివేత కార్యక్రమం!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- నకిలీ సర్టిఫికెట్లతో అర్హులమని తెలుపుతూ అర్హులకు అందాల్సిన పెన్షన్లను అనర్హులు పెన్షన్ పొందడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి అందిన ఫిర్యాదుల మేరకు అనర్హుల ఎరువేతలో భాగంగా సోమవారం కొండపి నియోజకవర్గం లో సంబంధిత ప్రభుత్వాధికారులు పెన్షన్ దారుల ఇ ళ్లకు అర్హతను నిర్ధారించే విధానంలో భాగంగా నేరుగా వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో 6000 రూపాయల పైబడి పెన్షన్ తీసుకుంటున్న వారిలో నకిలీ సర్టిఫికెట్ల ద్వారా పెన్షన్లు పొందుతున్నట్లు ప్రభుత్వం గుర్తించడం జరిగింది. ఈ క్రమంలో అటువంటి పెన్షన్ దారుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి తద్వారా తదుపరి చర్యలు సంబంధిత అధికారులు తీసుకోనున్నాట్లు తెలిసింది.

# నూజివీడు మండలం ఎంపీడీవో కి గ్రామస్తులు కృతజ్ఞతలు ప్రతి ఇంటికి ఉపాధి హామీ కార్డు




నూజివీడు నియోజకవర్గం, (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా, నూజివీడు నియోజకవర్గం,పరిధిలోని నూజివీడు మండలం, మీర్జాపురం గ్రామంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు మీర్జాపురం గ్రామంలో చాలా అవకతవకలు జరిగాయి అని గుర్తించడం జరిగింది. దీని పైన ఇకపై ఎటువంటి అవకతవకలు జరగకుండా క్రమశిక్షణ చర్యలో భాగంగా ప్రతి ఇంటికి ఉపాధి హామీ కార్డు ఉంటే ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండదని నూజివీడు మండల ఎంపీడీవో మీర్జాపురం గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి ఉపాధి హామీ కార్డు పంపించవలసిందిగా ఆదేశిస్తూ నూజివీడు మండలంలోని మహిళా పోలీసులు మరియు వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఈరోజు మీర్జాపురం లో 50 మందికి డ్యూటీ వేశారు. ఈ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మీర్జాపురం గ్రామ సర్పంచ్ శ్రీమతి గోళ్ళ పద్మ మరియు గ్రామ పెద్దల సమక్షంలో ప్రారంభించడం జరిగింది. దీనివల్ల భవిష్యత్తులో ఎప్పుడు కూడా ఎవరి పనికి తగ్గ వేతనం వాళ్ళ అకౌంట్లో డైరెక్ట్ గా పడటం కోసం మరియు ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా జరుగుతుంది ఇటువంటి మంచి విషయాన్ని చేసినా నూజివీడు ఎంపీడీవో కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

## నిరుపేదలకు "ఆరోగ్య భీమా" పథకం ఏప్రిల్ 1 విడుదల చేయనున్న - కూటమి ప్రభుత్వం



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా రాష్ట్రంలోని కోటి 43 లక్షల పేదల కుటుంబాలకు 25 లక్షల వరకు ఆరోగ్య భీమా అందించే ఈ పథకం ఈ ఏడాది ఏప్రిల్ 1న విడుదల చేయనున్నట్లు టిడిపి మాధ్యమాల్లో ట్విట్ చేయడం జరిగింది. ఈ క్రమంలో ప్రతి కుటుంబానికి 2,500/- రూపాయలు వరకు ప్రీమియంను ప్రభుత్వమే చెల్లిస్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# జవాన్ పదవీ విరమణ

శెట్టురు/:శెట్టురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2003 సంవత్సరంలో పదవ తరగతి చదివి తర్వాత భారత సైన్యంలో చేరి 17 సంవత్సరాలు పాటు భారత సైన్యంలో పనిచేసినటువంటి చింతర్లపల్లి టైం అయిపోతుంద కి చెందిన నరసింహామూర్తిని శెట్టురుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ ఖాన్ మరియుశెట్టురు గ్రామస్తులు మారుతి నగేష్ హనుమంతరాయుడు గురు ప్రసాద్ వడ్డే గంగాధర మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఘనంగా సత్కరించారు ఈ అబ్బాయి పదో తరగతి శెట్టురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చదివి ఉన్నత స్థాయికి వెళ్లి దేశానికి సేవ చేయడం అభినందనీయం అని పాఠశాల తరఫున సన్మానం చేస్తున్నట్లు తెలియజేశారు ఇతను జమ్మూ కాశ్మీర్ ఉత్తరప్రదేశ్ రాజస్థాన్ పంజాబ్ తదితర ప్రాంతాల్లో పనిచేశారు 2025 జనవరి ఒకటో తారీకు రాత్రి పదవి విరమణ రాజస్థాన్లోని జై సల్మారు నందు పదవీ విరమణ చేశారు

# పశువైద్య శిబిరం విజయవంతం..

మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి /: కృష్ణ మండలం వాసునగర్ లో పాడి పశువులలో గర్భకోశ వ్యాధి చికిత్సల శిబిరం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఎదకు రాని పశువులకు చికిత్సలు చేసి వాటికి లవణ మిశ్రమం ( మినరల్ మిక్సచర్ )మరియు కాల్సియం సిరప్ లు మరియు కాఫ్ ర్యాలీ నిర్వహించి దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. ఈ శిబిరంలో నారాయణపేట జిల్లా పశు వైద్య అధికారి డా. ఈశ్వర్ రెడ్డి, స్థానిక మండల పశు వైద్య అధికారి డా. రామన్ సిద్ధార్థ, మరియు మాగనూరు, నర్వ, కర్ణి, పెద్దకడుమూరు పశు వైద్య శాలల డాక్టర్లు మరియు మగనూరు వెటరినరీ అసిస్టెంట్ శశి కుమార్ గోపాలమిత్ర సూపర్ వైజర్ ఉత్తెజ్ కుమార్ మరియు గోపాల మిత్రలు హన్మంత్ రావు, నాగప్ప, రామకృష్ణ మరియు హిందూపూర్ ఓస్ లింగప్ప మరియు గ్రామంలోని రైతులు పాల్గొనడం జరిగింది.

# పేదల పక్షాన నిలబడే ఎమ్మెల్యేను పాశిం

గూడూరు, కోట మండలం రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో భాగంగా కేశవరం పంచాయతీ నందు రెవెన్యూ సదస్సు లో గూడూరు నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొని పంచాయతీ లో పేదల భూములు లాకున్న అక్రమ దారులు వలన భూములు కోల్పోయిన వారి నుండి రెవెన్యూ సమస్య లపై ప్రజల వద్ద అర్జీలను స్వీకరించి త్వరగా పరిష్కరించే విధముగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఘనంగా దద్దాల జ్ఞాన కృత్విక్ యాదవ్ జన్మదిన వేడుక



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ శ్రీమతి మంజు భార్గవిల ముద్దుల తనయుడు దద్దాల జ్ఞాన క్రిత్విక్ రెండవ జన్మదిన వేడుక సిఎస్పురం మండలం అంబవరం కొత్తపల్లి లోని భైరవ కోన పుణ్య క్షత్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దద్దాల దంపతులు త్రిముఖ దుర్గాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో మొక్కుబడిగా సమర్పించిన గోవును ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా జ్ఞాన కిత్విక్ జన్మదిన కార్యక్రమానికి ఆరు మండలాల నుంచి విచ్చేసిన నాయకులకు కార్యకర్తలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు అందరూ తన కుటుంబం క్షేమం కోసం కాంక్షించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపత రెడ్డి, కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం,పీసి పల్లి జడ్పిటిసి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం,పామూరు మండలం సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి,పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్రా రెడ్డి, పీసీపల్లి ఎంపీపీ అత్యాల జఫన్యా, హెచ్ఎం పాడు మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి,కొండారెడ్డి జయరామిరెడ్డి మేకల మాల్యాద్రి,సుదర్శన్, వీరాంజనేయులు,రమేష్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ చాంద్ బాషా,బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకట్రావు చౌదరి రేగుల బాలయ్య




చౌదరి సీనియర్ నాయకులు అంబటి కొండారెడ్డి, సర్పంచ్ స్వర్ణ ఏడుకొండల రెడ్డి,కనిగిరి, రాచపూడి మాణిక్యరావు, సిఎస్పురం మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, మితికల గురవయ్య కోయిలంపాడు సర్పంచి బుజ్జి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమణయ్య, పెరుగు రామసుబ్బయ్య,మాజీ జడ్పీటీసీ కమ్మనితి సుబ్బమ్మ,వెలిగండ్ల ఎంపీపీ లక్ష్మీకాంతం తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు నాగూరు, వెంకటరమయ్య,బొబ్బ వెంకటరెడ్డి, వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి,, మాజీ సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, కనిగిరి నాయకులు మూలే గోపాల్ రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, దాద్దిరెడ్డి మాలకొండ రెడ్డి,సంగటి



మహేందర్ రెడ్డి,సిఎస్పురం నాయకులు మేకల బాలు, దేవరాజు, పామూరు ఎస్టీ సెల్ శ్రీరామ్ శ్రీనివాస్,ఎంపీటీసీ పెద్దన్న,వాకమల్ల రాజశేఖర్ రెడ్డి, హెచ్ఎం పాడు మండలం పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులు రెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్, తాతపూడి నాని,హనుమంతునిపాడు మండలం సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి,రైతు సంగం నాయకులు సిద్ధారెడ్డి, మర్తల వెంకటేశ్వరరెడ్డి,గురు ప్రసాద్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, రసూల్ డాక్టర్,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బుజ్జి, మున్సిపల్ కౌన్సిలర్ తమ్మినేని సుజాత శ్రీరామ్ రెడ్డి మహిళా నాయకులు నాగమణి నాగూర్బి భారతి తదితరులు పాల్గొన్నారు.

# : క్రీడా నైపుణ్యత చాటిన విద్యార్థులు...

మక్తల్ నియోజకవర్గ ప్రతినిది:నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో 5 న మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో జరిగిన జిల్లా స్థాయి షూటింగ్ బాల్ బాలికల, మహిళా క్రీడల్లో సగం బండ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల బాలికలు పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్రస్థాయి సౌత్ జోన్ జాతీయస్థాయి మహిళ క్రీడా ఎంపికలకు 8 మంది బాలికలు వైష్ణవి ,నవ్య శ్రీ, మేఘ వర్ష, అరుణ , రేణుక,తేజస్విని భవిత ,ఐశ్వర్య, అలాగే రాష్ట్ర స్థాయి సైకిలింగ్ పోటీలకు నందిని, లాస్య, చందన ఎంపికైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ తెలిపారు. వీరందరూ ఈ నెల 7 నుండి 8 వరకు షూటింగ్ బాల్ క్రీడాకారులు హైదరాబాద్ దోమలగూడ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో జరుగు రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొంటారని, అలాగే సైక్లింగ్ క్రీడాకారిణులు హైదరాబాద్ కీసరలో జరుగు రాష్ట్ర స్థాయి సైకలింగ్ పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపల్ చంద్రకళ తెలిపారు. వీరందరూ ఎంపిక కావడానికి ఉచితంగా క్రీడలలో మెరుగైన శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడానికి కృషిచేసిన కోచ్ బి. గోపాలమును రాష్ట్ర స్థాయికి ఎంపికైన బాలికలను, పిఈటీ శ్రీలతను ప్రిన్సిపల్ చంద్రకళ, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు అభినందించారు.

# 37 మంది దివ్యాంగులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

గూడూరు, :: స్థానిక త్యాగరాజావీది లోని శ్రీ కళ్యాణవీరభద్ర స్వామి దేవ స్థానములో రెడ్ సంస్థఆద్వర్యంలో ఇన్నర్ వీల్ ఆంధ్రమహిళా మండలి వారి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికీ దాతలు గా కొండారెడ్డి సౌజన్య 5000/-రూ. అందజేశారు ఈ కార్యక్రమానికి డా. రోహిణమ్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇంకా ఆంధ్ర మహిళా మండలి కార్యదర్శి విష్ణువందన , ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి అనితా సభ్యులు లక్ష్మి లు ఇంకా రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, ,పల్లం వెంకటేశ్వర్లు, మెదురు శ్రీనివా సఆచారి పాల్గొన్నారు.

## సూపర్ స్టార్లు కాదు.. ఆడేవారినే జట్టులోకి తీసుకోవాలి : హర్భజన్ సింగ్



జట్టుల్లో సూపర్‌స్టార్ సంస్కృతికి స్వస్తి పలకాలని.. ప్రదర్శన ఆధారంగా జట్టును ఎంపిక చేయాలని మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ బీసీసీఐని కోరారు. పదేళ్ల తర్వాత టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్-గవాస్కర్ సిరీస్‌ను కోల్పోయింది. జట్టుల్లో సూపర్‌స్టార్ సంస్కృతికి స్వస్తి పలకాలని.. ప్రదర్శన ఆధారంగా జట్టును ఎంపిక చేయాలని మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ బీసీసీఐని కోరారు. పదేళ్ల తర్వాత టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్-గవాస్కర్ సిరీస్‌ను కోల్పోయింది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ స్పందించాడు. యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. జట్టులో సూపర్ స్టార్ సంస్కృతి ఉందని.. తమకు సూపర్‌స్టార్లు వద్దని.. కేవలం మంచి ప్రదర్శన చేసే ఆటగాళ్లు కావాలన్నాడు. జట్టు ఆట తీరును బాగుంటేనే రాణిస్తుందని.. సూపర్ స్టార్ అవ్వాలనుకునే వారు ఇంట్లోనే ఉండి.. ఆడుకోవాలని సూచించాడు. జూన్‌లో భారత్‌లో ఇంగ్లండ్ జట్టు పర్యటించనున్నది. అప్పటి వరకు ఏం జరుగబోతోంది.. టీమ్‌లో ఎవరుంటారు? ఎవరు ఉండరనే అంశంపై అందరూ చర్చిస్తున్నారని.. ఇది సాధారణ సమస్యేనని తాను నమ్ముతున్నానని హర్భజన్ పేర్కొన్నాడు.

## ఉపకార వేతనాలు, బోధన రుసుముల దరఖాస్తు గడువు పెంపు.

### -జిల్లా షెడ్యూల్డ్ కులాల అభి వృద్ధి శాఖ.

నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఉపకార వేత నాలు, భోదన రుసుముల ధర ఖాస్తు గడువు పెంపు,నారాయ ణ పేట జిల్లాలో ని అర్హత గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టి, ఈ బిసి, దివ్యాంగ విద్యార్థిని- వి ద్యార్థుల ఉపకారవేతనాలు, బోదన రుసుముల పథకానికి దరఖాస్తు గడువు ను మార్చి 31వరకు పొడిగించినట్లు ఎస్సి కులాల అభివృద్ధి అధికారి కె. ఉమాపతి ఒక పత్రికా ప్రకటన లో తెలిపారు.2024-25 విద్యా సంవత్సరానికి గాను సెప్టెంబర్ 1 నుంచి డిసెంబరు 31 వరకు ఈ పాస్ వెబ్సైట్లో దరఖాస్తు చే సుకు నేందుకు ప్రభుత్వం గడు వు విదించగా, ధరఖాస్తులు త క్కువగా వచ్చినందున ప్రస్తుత విద్యాసంవత్సరానికి రాష్ట్రవ్యా ప్తంగా7,44,060 మంది రెన్యూ వల్ విద్యార్థులుఉండగా 4,08, 171 మంది రిజిస్ట్రేషన్ చేసు న్నందున, కొత్తగా కోర్సుల్లో చేరి న విద్యార్థులసంఖ్య 4,83,254 మంది ఉంటార ని ప్రభుత్వంఅంచనా వేయగా.. కేవలం1, 39,044 మందిమాత్రమే దర ఖాస్తు చేయగా దీం తో ప్రభు త్వం ధరఖాస్తుగడువును మా ర్చి31 వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు.జిల్లా ఎస్సీ కులాల అభివృద్ధి అధికారి నా రాయణపేట.

## నిరుద్యోగులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం : ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.పి. ఐ.సుభాని,రాష్ట్రనాయకులు జంగాల చైతన్య

చిలకలూరిపేట :(వెంకట బుల్లోడు) అఖిల భారత యువజన సమాఖ్య నియోజకవర్గ సమావేశం చిలకలూరిపేటలోని సీ.పీ.ఐ కార్యాలయంలో సోమవారం సౌటుపల్లి చిన్నబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఏ.ఐ.వై.ఎఫ్.రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ సుభాని,రాష్ట్ర నాయకులు జంగాల చైతన్య ముఖ్య అతిదులుగా హాజరయ్యారు.ఏ.ఐ.వై.ఎఫ్. పతాకాన్ని ఏ.ఐ.వై.ఎఫ్. మాజీ నాయకులు తాళ్లూరి బాబురావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల నిరుద్యోగుల సంఖ్య నానాటికీ పెరిగిపోతున్నదని,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని, ముఖ్యంగా మూడో సారి అధికారంలోకొచ్చిన బీజేపీ ప్రభుత్వం యువతను భావోద్వేగాలతో రెచ్చగొట్టి అశాంతి పరిస్థితులను సృష్టించడం తప్ప,దేశంలోని యువతకు కావాల్సిన ఏ ఒక్క ప్రయోజనకరమైన విధానాలను తీసుకురాక పోగా,నిరుద్యోగాన్ని నానాటికీ పెంచి పోషిస్తూ కార్పొరేట్ కంపెనీలకు తక్కువ వేతనానికే పనిచేయించుకొనే అవకాశాన్ని కల్పిస్తోంది అని అన్నారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం డీఎస్సీ ని ఇంకా పెంచుకొంటూ పోతూ వుందే తప్ప, త్వరిత గతిన డీఎస్సీ ని నిర్వహించి, ఏప్రిల్, మే లోగా ఉద్యోగ నియామకాలను పూర్తిచేసి రానున్న కొత్త అకడమిక్ కు నూతన ఉపాధ్యాయులను పాఠశాలలకు పంపే ఏర్పాట్లు ఏ మాత్రం చేయడం కనిపించడం లేదన్నారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లాకు ఏ పరిశ్రమ లూ , ఏ ప్రాజెక్టులను ఏర్పాటు చేయకుండా అటు నిరుద్యోగులను, ఇటు రైతాంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుండడం చాలా బాధాకరం అని అన్నారు. అదే విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,ముఖ్యంగా వాలంటీర్లను విధుల్లోకి తీసుకొని వారికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నెలకు 10 వేల రూపాయల గౌరవేతనం ఇవ్వాలని , వారు దాదాపు నాలుగు నెలల నుండి పోరాటం చేస్తున్న ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోక పోవడం చాలా దారుణమని వారు ఆవదన వ్యక్తం చేశారు. మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఎఐటియుసి ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు ప్రసంగించిన అనంతరం ఏ.ఐ.వై.ఎఫ్.నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఏ.ఐ.వై.ఎఫ్. అధ్యక్షులుగా సౌటుపల్లి చిన్నబాబు, కార్యదర్శిగా కె.మల్లికార్జున్, పట్టణ ఏ.ఐ.వై.ఎఫ్.కన్వీనర్ గా బి.రాంబాబు తో పాటు 11 మంది ఏరియా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది తెలిపారు.

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**భానోత్ రవిచందర్ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన.**

ములుగు ప్రతినిధి ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ ద్వారా తేది:07-01-2025 నాడు పి ఎస్ ఆర్ .గార్డెన్ సోమలగడ్డ క్రాస్ రోడ్ చాల్వాయి గోవిందరావు పేట మండలం ములుగు జిల్లా నందు అర్హత కలిగిన యువతకి వివిధ ప్రైవేట్ కంపెనీ ల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనుందిములుగు జిల్లాలోని యువతి, యువకులు 10వ తరగతి, ఐటిఐ,పాలిటెక్నిక్,డిగ్రీ మరియు పీజీ వరకు చదివిన నిరుద్యోగులు పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరుతున్నాముఈ మెగా జాబ్ మేళాలో 50కి పైగా కంపెనీలు పాల్గొని 30 కంపెనీలు సొంతంగా ట్రైనింగ్ ఇచ్చి,వసతి కల్పించి ఉద్యోగాన్ని పొందడానికి అవకాశం ఇస్తున్నారుకనీస వేతనం 10000 వేల రూపాయల నుండి 40000 రూపాయల వరకు ఇస్తున్నార కాబట్టి ములుగు జిల్లా యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంపాదకీయం

# బిలియనీర్ల గుప్పెట్లో ప్రజాస్వామ్యం

## (విశ్లేషణ)

అదుపులేని సంపదతో ఆధిపత్యం చెలాయిస్తున్న ప్రపంచంలో ప్రజాస్వామ్య వ్యవస్థలు కొదిమంది బిలియనీర్ల ముందు సాగిలపడటం, వారి గుప్పెట్లో 'ఆర్థిక నిరంకుశత్వం' కొనసాగడం ఆందోళన కలిగిస్తున్నది. కేవలం తమ అక్రమ సంపదకు రక్షణ కవచంగా మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థను తమ గుప్పెట్లో చీకించుకుంటున్న కొద్ది మంది బిలియనీర్ల వ్యవహారశైలి నిరంకుశ వ్యవస్థల అధినేతల కన్నా ప్రమాదకరంగా మారుతున్నది. ప్రజాస్వామ్యం, సామ్రాజ్యవాదం కూడలిలో ఒక వ్యక్తి స్థిరంగా న్యాయం, సమానత్వం కోసం తన స్వరం వినిపించగలగడం ఆశ్చర్యకరమే.అమెరికా సెనేట్‌లో తన మూడవ పదవీకాలం గడుపుతూ, అమెరికన్ కాంగ్రెస్ చరిత్రలో ఎక్కువ కాలం పనిచేసిన స్వతంత్ర సెనేటర్ బెర్నీ సాండర్స్ ఆర్థిక అసమానత, రాజకీయ అవినీతికి వ్యతిరేకంగా పోరాటానికి పర్యాయపదంగా నిలుస్తున్నారు. 'చాలా తక్కువ సంఖ్యలో ధనవంతులైన బిలియనీర్లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎక్కువ భాగాన్ని కలిగి ఉన్నారు. దానిని నియంత్రిస్తున్నారు' అంటూ ప్రస్తుత పరిణామాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2020 నుంచి ప్రపంచవ్యాప్తంగా ఐదు బిలియన్ల మంది పేదలుగా మారగా, అదే సమయంలో ప్రపంచంలోని ఐదుగురు ధనవంతులైన బిలియనీర్లు తమ సంపదను రెట్టింపు చేసుకున్నారని ఆయన గుర్తుచేశారు. ఆయన ప్రకారం, ఈ బిలియనీర్లు ప్రతి గంటకు ఊహించలేని రేటుతో %వి%14 మిలియన్ల సంపదను సేకరిస్తున్నారు. ప్రపంచంలోని అత్యంత ధనవంతుడైన ఎలోన్ మస్క్, కొన్ని నెలల్లోనే తన సంపదకు గత అమెరికా ఎన్నికల అనంతరం %వి%120 బిలియన్లను జోడించాడు. సాండర్స్ స్పష్టమైన ఆగ్రహంతో 'ఈ సంపద దొరికిందా?' అని ప్రశ్నించారు. రెండవ ధనవంతుడైన జెఫ్ బెజోస్ కూడా వెనుకబడి లేదు. అదే కాలంలో అతని సంపద %వి%67 బిలియన్లు పెరిగింది. మరో ఆందోళనకర పరిణామం దారుణంగా జరుగుతున్న పన్నుల ఎగవేత. పలు నివేదికలను ఉటంకిస్తూ, కేమన్ దీవులు వంటి ఆఫ్‌షోర్ పన్ను స్వర్గధామాలలో %వి%32 ట్రిలియన్ల వరకు ఇటువంటి సంపన్నులు నిల్వ చేశారని, ఉద్దేశపూర్వకంగా తమ న్యాయమైన పన్నుల వాటాను చెల్లించకుండా తప్పించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. 'వేరే మాటల్లో చెప్పాలంటే, ప్రభుత్వాలకు నిధులు తక్కువగా చేస్తూ, ఈ వ్యక్తులు పన్ను స్వర్గధామాలలో ట్రిలియన్ల కొద్దీ దాచిపెట్టారు' అని సాండర్స్ స్పష్టం చేశారు. 'మా (అమెరికా) ఇటీవలి ఎన్నికలను కొనుగోలు చేయడానికి కేవలం 150 మంది బిలియనీర్ కుటుంబాలు దాదాపు %వి%2 బిలియన్లు ఖర్చు చేశాయి' అని సాండర్స్ తెలిపారు. ఈ సందర్భంగా డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతుగా ఎలోన్ మస్క్ %వి%277 మిలియన్లు ఖర్చు చేసిన మొత్తాన్ని సాండర్స్ 'పెట్టుబడి' అని పిలిచారు. ఇది మస్క్ తన ప్రయోజనాల కోసం చెల్లించిన మొత్తంగా అభివర్ణించారు. రక్షణ కాంట్రాక్టర్లు కూడా ఈ వ్యవస్థలో భాగస్వాములు అని సాండర్స్ ఆరోపించారు. ఎన్నికల చక్రంలో %వి%38 మిలియన్లు ఖర్చు చేసిన ఈ కార్పొరేషన్లు ఇప్పుడు ట్రిలియన్ డాలర్ల సైనిక బడ్జెట్ నుండి ప్రయోజనం పొందేందుకు సిద్ధంగా ఉన్నాయి. సాండర్స్ ప్రకారం, ఈ బడ్జెట్ వ్యర్థాలు, మోసాలతో నిండి ఉంది. ప్రజలకు జవాబుదారీతనం కంటే కొంతమందికి లాభాలకు ప్రాధాన్యత ఇస్తుంది.'ఇది ప్రజాస్వామ్యం కాదు అని సాండర్స్ ప్రకటించారు. ఇది ఒక వ్యక్తి, ఒక ఓటు కాదు. ఇది మనమందరం కలిసి మన భవిష్యత్తును నిర్ణయించుకోవడం కాదు. ఇది ఒక సామ్రాజ్యవాదం అని ఆయన స్పష్టం చేశారు. భారతదేశంలో సైతం పరిస్థితులు అందుకు భిన్నంగా లేవు. మన ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేశామని, మరో రెండు, మూడేళ్ళలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కాబోతుందని ప్రధాని నరేంద్ర మోడీ గర్వంగా చెప్పుకుంటున్నారు. అదే సమయం లో గత ఐదేళ్లుగా 80 కోట్ల మంది పేదలకు రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తున్నామని, మరో నాలుగేళ్లు ఇవ్వబోతున్నామని తన ఉదారతను చాటుకుంటున్నారు. అంటే సుమారు 60% మంది ప్రజలు తిండి గింజల కోసం ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడుతున్నట్లు నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు. నూతన ఆర్థిక సంస్కరణల అనంతరం గనులు వంటి సహజ వనరులు, విమానాశ్రయాలు, ఓడరేవులు వంటి భారీ మౌలిక సదుపాయాలు అన్ని కొద్దీ మంది బిలియనీర్ల హస్తగతం అయ్యాయి. కేవలం ఐదు శాతం మంది మాత్రమే తమ సంపదను పలు రెట్లు పెంచుకోగలుగుతున్నారు. కానీ సుమారు 80% మంది ప్రజల జీవితాలు అగమ్యగోచరంగా నిలుస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో 1950 తర్వాత సుమారు 70% మంది వరకు వ్యవసాయ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ఆధారపడుతూ మన జిడిపికి 59% వరకు సమకూరుస్తూ ఉండేవారు. అయితే నేడు వారి శాతం సుమారు 60 శాతం వరకు ఉన్నప్పటికీ వారి ఆదాయం మాత్రం జిడిపిలో 16 శాతానికి మించి లేదు. ఆ 16 శాతంలో కూడా నిఖార్సయిన వ్యవసాయం నుండి అందులో సగం 8% మాత్రమే. అంటే నేడు ప్రధాని చెబుతున్న మన ఆర్థికాభివృద్ధి అంత కొద్ది మందికి మాత్రమే పరిమితమవుతున్నది. అత్యధిక శాతం ప్రజలు దారిద్ర్యంలో మగ్గుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో మూడేళ్ళుగా రైతులు తమ డిమాండ్లపై ఆక్రందనలు చేస్తుంటే కనీసం వారితో చర్చలు జరిపేందుకు కూడా మన పాలకులకు తీరిక ఉండటం లేదు. మద్దతు ధరపై స్వయంగా ప్రధాన మంత్రి పార్లమెంట్ సాక్షిగా ఇచ్చినా హామీకి విలువలేకుండా పోయింది. రైతులను తీవ్రవాదులతో పోలుస్తూ ఆర్థిక నేరస్థులకు రాజమర్యాదలు చేస్తున్నారు. ప్రభుత్వ విధానాలను ఆర్థిక నేరస్థులే నిర్ణయించే ఓ విభ్రాంతికరమైన వ్యవస్థలు నేడు ప్రపంచంలో కొనసాగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులు నేడు ప్రపంచంలో ప్రజాస్వామ్య వ్యవస్థల మనుగడను సవాల్ చేస్తున్నాయి. తాజాగా అమెరికాలో జరిగిన అధ్యక్ష ఎన్నికలను చూస్తే ప్రజాస్వామ్య వ్యవస్థపై అక్కడి యువతలో విశ్వాసం సన్నగిల్లుతున్న ఆందోళనకర పరిస్థితులు వెల్లడి అవుతున్నాయి. ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాలకు అండగా నిలబడుతూ వస్తున్న అమెరికా నేడు అన్ని దేశాలలోని 'నిషేధిత' ఉగ్రవాద, తీవ్రవాద, వేర్పాటువాద నేతలకు స్వర్గంగా మారుతుంది. అక్కడి విశ్వవిద్యాలయాలలో వారు బహిరంగంగా కార్యకలాపాలు జరుపుతున్నారు. పైగా హింసాయుత చర్యలకు దిగుతున్నారు. డెమొక్రాటిక్ అభ్యర్థి ఓటమికి ఇటువంటి పరిస్థితులే ప్రధాన కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థలకు గట్టి మద్దతుదారునిగా నిలబడిన అమెరికా ఇప్పుడు నిరంకుశ వ్యవస్థలను సహించ గలగడమో లేదా అవసరమైతే మద్దతు ఇచ్చేందుకు సిద్ధపడటంలో చేయగలుగుతుంది. దురదృష్టవశాత్తు బైడెన్ పరిపాలన యుద్ధనేరాలకు ఇజ్రాయెల్‌ను జవాబుదారీగా చేయడం లో విఫలం కావడంతోపాటు ఆర్థిక రంగంలో సాధించిన విజయాలను సగటు అమెరికా ఓటరుకు స్పష్టమైన ప్రయోజనాలుగా అనువదించడంలో స్పష్టమైన అసమర్థత కారణంగా డెమొక్రాట్ల పాలనపై భ్రమను మరింత తీవ్రతరం చేశాయి. ట్రంప్ స్పష్టంగా జాత్యహంకార, స్త్రీ ద్వేషపూరిత, 'అమెరికా ఫస్ట్' వాక్చాతుర్యంపై దృష్టి సారించారు. 2020 ఎన్నికలలో పోలింగ్ శాతం అంత ఎక్కువగా లేనప్పటికీ, 2024 పోల్స్‌లో ట్రంప్ వాషింగ్టన్ డిసితో సహా దాదాపు 50 రాష్ట్రాలలో ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌పై గణనీయమైన శాతం ఓట్లను సాధించారు. అమెరికాలో ప్రజాస్వామ్యంపై విశ్వాసం క్షీణించడం, అంతర్జాతీయ వ్యవహారాలలో ట్రంప్ నేతృత్వంలో వాషింగ్టన్ నిష్క్రమణ ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య దేశాలపై పడే అవకాశం ఉంది.'అమెరికాలో ప్రజాస్వామ్య సూత్రాలపై బలహీనమైన నమ్మకం ప్రపంచవ్యాప్తంగా నిరంకుశ పాలనలకు ధైర్యంగా మారుస్తుంది. ముఖ్యంగా ఆసియాలో ప్రజాస్వామ్య సంస్థల స్థిరత్వాన్ని సవాలు చేస్తోంది. ఆసియా దేశాలు అభివృద్ధి చెందుతున్న ప్రపంచ శక్తి గతిశీలత, చైనా ప్రభావం పెరుగుతుండడంతో, బలమైన అమెరికా నాయకత్వం అదృశ్యమయ్యే బలమైన సంభావ్యత ప్రజాస్వామ్య పథాలకు ప్రమాదకరమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది' అని ప్రముఖ మానవ హక్కుల, ప్రజా స్వామ్య ఉద్యమ నాయకురాలు సూ సన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో రక్షణ వ్యయం తగ్గించాలనే విధానాన్ని ట్రంప్ ప్రకటించడంతో తైవాన్, దక్షిణ కొరియాలతో అమెరికా సంబంధాలు ఆందోళనకరంగా మారే అవకాశాలు ఉన్నాయి. చైనా- అమెరికాల మధ్య సమ వేదినవ్యకగా ఉంటూ వస్తున్న ఆసియన్ ఇప్పుడు చైనా వైపు మొగ్గ చూపే అవకాశం ఉంది. దక్షిణాసియాలో, ప్రజాస్వామ్యం, మానవ హక్కుల పట్ల ట్రంప్ ప్రదర్శించే నిర్లక్ష్యం ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్లకు ధైర్యం ఇస్తుంది. ఇటీవల దారుణమైన పాలన మార్పును సాధించిన బంగ్లాదేశ్ వంటి దేశాలకు సవాళ్లను కలిగిస్తుంది. ఆర్థికంగా, ముఖ్యంగా పాకిస్తాన్‌లో చైనా ప్రభావాన్ని నిరోధించడంపై ట్రంప్ దృష్టి భారత దేశానికి ప్రయోజనం చేకూర్చవచ్చు.

# హష్ మనీ కేసులో జైలుకు వెళ్లనున్న ట్రంప్!

# న్యాయమూర్తి ఏమన్నారంటే?



అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌నకు హుష్ మనీ కేసులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హుష్ మనీ కేసులో డొనాల్డ్ ట్రంప్ శిక్షను జనవరి 10న న్యాయమూర్తి ప్రకటించనున్నారు. ఒకవైపు జనవరి 20న ట్రంప్ దేశ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనుండగా, మరోవైపు ప్రమాణ స్వీకారానికి కొద్ది రోజుల ముందు ట్రంప్ న్యాయమూర్తి ఎదుట హాజరుకావాల్సి ఉంది.

### హుష్ మనీ కేసు అంటే ఏమిటి?

అమెరికా కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాపార రికార్డులను తప్పుడు గణనలపై మే నెలలో దోషిగా నిర్ధారించారు. ఈ విషయం 2016 సంవత్సరానికి సంబంధించినది. 2016 అధ్యక్ష ఎన్నికలకు ముందు పోర్న్ స్టార్ స్టార్మీ డేనియల్స్‌కు ట్రంప్ రహస్యంగా 1,30,000 డాలర్లు చెల్లించినట్లు ఆరోపణలు వచ్చాయి. ట్రంప్‌తో తనకున్న సంబంధానికి సంబంధించి స్టార్మీ డేనియల్స్ తనను బెదిరిస్తున్నందున ట్రంప్ ఈ చెల్లింపు చేసినట్లు సమాచారం. అయితే ఈ కేసులో ట్రంప్ మాత్రం ఈ ఆరోపణలు అవాస్తవమని, తానేమీ తప్పు చేయలేదని అంటున్నారు.

### కోర్టు ఏం చెప్పింది?

న్యాయమూర్తి జువాన్ మెర్చాన్ అమెరికా ఎన్నికల సమయంలో ఈ కేసుపై విచారణను నిలిపివేశారు. ట్రంప్ రక్షణ, ప్రాసిక్యూషన్ కేసు భవిష్యత్తును పరిగణనలోకి తీసుకునేలా శిక్షను నిరవధికంగా వాయిదా వేశారు. దీని తర్వాత, ఈ విషయంపై మరోసారి చర్యలు తీసుకుంటూ, న్యూయార్క్‌లో డొనాల్డ్ ట్రంప్ తన రహస్య డబ్బు కేసులో జనవరి 10 న శిక్ష విధించాలని కోర్టు ఆదేశించింది. అయితే జనవరి 20న దేశాధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేయాల్సి ఉండగా, జనవరి 10న హుష్ మనీ కేసులో శిక్ష ఖరారు కానుంది. జనవరి 10న ట్రంప్‌నకు ఎలాంటి శిక్ష వేస్తారు. అధ్యక్షుడయ్యేలోపు జైలుకెళ్లే అవకాశం ఉందా అన్నదే ప్రస్తుతం అందరి మదిలో మెదులుతున్న ప్రశ్న. అయితే, ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమిస్తూ న్యాయమూర్తి కొన్ని సూచనలు కూడా ఇచ్చారు. న్యాయమూర్తి జువాన్ మెర్చాన్ ట్రంప్‌నకు జైలు శిక్ష, పరిశీలన లేదా జరిమానా విధించడం లేదని, బదులుగా అతనికి షరతులు లేని డిశ్చార్జ్ ఇస్తానని సూచించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ వ్యక్తిగతంగా లేదా వాస్తవంగా విచారణకు హాజరుకావచ్చని కూడా న్యాయమూర్తి తెలిపారు. కొత్తగా ఎన్నికైన ప్రెసిడెంట్ ట్రంప్‌ను శిక్షించేందుకు తనకు చాలా ఆప్షన్‌లు ఇచ్చారని, ఇందులో తాను ఈ కేసుతో చెదిరిపోకుండా అధ్యక్షుడి బాధ్యతలను నిర్వహించగలనని జస్టిస్ మార్చన్ అన్నారు.

2029లో అధ్యక్ష పదవీకాలం పూర్తికాగానే ట్రంప్ (78)కు శిక్ష విధించాలనేది తనకు ఇచ్చిన మొదటి ఆప్షన్ అని న్యాయమూర్తి తెలిపారు. లేదా జైలుకు వెళ్లకుండా ఉండే శిక్షను కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. గత నెల, జస్టిస్ మెర్చన్ ట్రంప్ హుష్ మనీ నేరారోపణ చెల్లుబాటు అవుతుందని తీర్పు ఇచ్చారు. ప్రస్తుతం పదవిలో ఉండగానే నేరస్థుడిపై శిక్ష పడిన తొలి అధ్యక్షుడిగా ట్రంప్ రికార్డులకెక్కనున్నారు. శిక్ష తర్వాత, అతను ఈ నిర్ణయంపై అప్పీల్ చేయవచ్చు. అంతకుముందు, నవంబర్ 26 న హుష్ మనీ కేసులో ట్రంప్‌కు శిక్ష విధించాల్సి ఉంది. అయితే ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన తర్వాత న్యాయమూర్తి మార్చన్ ఈ తేదీని వాయిదా వేశారు. గతంలో, ట్రంప్ తన ఎన్నికల విజయాన్ని ఉపయోగించి ఈ కేసును కొట్టివేయడానికి ప్రయత్నించారు. అయితే, మెస్సీ కేసును వెంటనే కొట్టివేయాలని, శిక్షను పొడిగిస్తూ న్యాయమూర్తి తీసుకున్న నిర్ణయాన్ని ట్రంప్ తరుపు న్యాయవాదుల బృందం విమర్శించింది. జడ్జి నిర్ణయాన్ని ట్రంప్ బృందం వ్యతిరేకిస్తోంది. శుక్రవారం, ట్రంప్ ప్రతినిధి, న్యాయమూర్తి మెర్చన్‌కు శిక్ష విధించడాన్ని విమర్శించారు. ట్రంప్ ఎటువంటి శిక్షను ఎదుర్కోకూడదని అన్నారు. ఇదిలావుంటే, వ్యాపార రికార్డులను తప్పుదారి పట్టిస్తే %ఖా%లో నాలుగు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించడం జరుగుతుంది. కానీ కనీస శిక్ష లేదు. జైలు శిక్ష అవసరం లేదు. తన ఎన్నికల విజయానికి ముందు, న్యాయ నిపుణులు ట్రంప్ వయస్సు, అతని చట్టపరమైన రికార్డును బట్టి జైలు శిక్ష అనుభవించే అవకాశం లేదని భావించారు. మరోవైపు, ట్రంప్‌పై ఇప్పటి వరకు మరో మూడు కేసులు నమోదయ్యాయి. ఒకటి క్లాసిఫైడ్ డాక్యుమెంట్‌లకు సంబంధించినది. రెండోవది 2020 ఎన్నికలలో తన ఓటమిని తిప్పికొట్టడానికి అతను చేసిన ఆరోపణలకు సంబంధించినవి.

# 'సీజ్ ద షిప్' ఎపిసోడ్ లో ఇప్పుడు డెమరేజ్ పంచాయితీ!





ఒక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి.. అందునా పవన్ కల్యాణ్ లాంటి నేత నోటి నుంచి ఒక మాట వస్తే.. దాని ఎఫెక్టు ఇంతలా ఉంటుందా? అన్నదిప్పుడు చర్చగా మారింది. కూటమి సర్కారును నిత్యం విమర్శించే వారు.. తప్పుల్ని వేలెత్తి చూపే వారు.. పవన్ మాటల్ని కామెడీగా తీసుకోవటం.. ఎటకారం చేయటం.. తప్పుడు ప్రచారం చేసినప్పటికి.. నిదానంగా పవన్ మాట పవర్ ఏమిటో ఇప్పుడు తెలుస్తుందని చెప్పాలి. / పేదలకు చేరాల్సిన పీడీఎస్ బియ్యం.. భారీ షిప్ ద్వారా విదేశాలకు వెళుతున్న వేళ.. ఆకస్మిక తనిఖీతో దిమ్మ తిరిగే షాకిచ్చిన ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. పనిలో పనిగా 'సీజ్ ద షిప్' అన్న మాట ఎంత సంచలనంగా మారిందో తెలిసిందే. రీల్ హీర్ మాదిరి రియల్ లైఫ్ లోనూ సీజ్ ద షిప్ అన్న ఆదేశంతో అసలుసిసలైన హీరోయిజాన్ని చూపించారు పవన్ కల్యాణ్. ఆయన మాటతో కాకినాడ పోర్టులో స్టెల్లా ఎల్ పనామా నౌక నిలిచిపోయింది. ముందస్తు ఒప్పందం ప్రకారం నిర్దేశించిన తేదీలోపు ఓడలో సరుకు లోడింగ్ పూర్తి చేసి ఎగుమతికి క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంది. అందుకు భిన్నంగా పోర్టులో నౌకను ఎన్ని రోజులు నిలిపి ఉంచితే.. అన్ని రోజులకు షిప్ యాజమాన్యం డెమరేజ్ ఛార్జీలు వసూలు చేస్తుంది. నవంబరు 28న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సీజ్ ద షిప్ అన్న దేశంతో నౌకలోని బియ్యంతో పాటు.. షిప్ కూడా కాకినాడ పోర్టులో నిలిచిపోయింది. పవన్ ఆదేశాల్ని తక్కువ చేసి చూపటానికి రూల్ పుస్తకంలోని అంశాల్ని కొందరు చూపిస్తూ.. ఎగతాళి చేస్తున్నా.. అత్యున్నత స్థానంలో ఉన్న వారి నోటి నుంచి వచ్చే ఆదేశాల తీవ్రత ఎంతన్న విషయం తాజాగా తెలుస్తోంది. పవన్ కల్యాణ్ నోటి నుంచి 'సీజ్ ద షిప్' అన్న మాట వచ్చిన తర్వాత నౌకలోని 1320 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని గుర్తించారు. దీన్ని అన్ లోడ్ చేసే ప్రక్రియ ఏదోలా ఆలస్యమవుతోంది. దీంతో ఈ నౌక పోర్టులోనే ఉండిపోయింది. నౌకను సీజ్ చేసే అధికారం రాష్ట్రానికి లేకున్నా.. ప్రత్యేక పరిస్థితుల్లో ఉండిపోయింది. సీజ్ చేసే సమయంలో.. అవసరమైతే ఈ అంశంపై కేంద్రంతో తాను మాట్లాడతానని పవన్ చెప్పటం తెలిసిందే. అందుకు తగ్గట్లే.. నౌక కాకినాడ పోర్టులో నిలిచిపోయింది. ఇలా నిలిచిన నౌకకు ప్రతి రోజు డెమరేజ్ ఛార్జీలు పడతాయి. ఈ నౌక సామర్థ్యం 52 వేల మెట్రిక్ టన్నులు కాగా.. అందులో 28 కంపెనీలకు చెందిన 38 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ఉంది. నవంబరు 28 ముందే లోడింగ్ జరిగింది. మరో 14 వేల మెట్రిక్ టన్నులు లోడింగ్ చేయాల్సి ఉంది. అలాంటి వేళలోనే పవన్ ఎంట్రీ ఇచ్చారు. గడిచిన 39 రోజులుగా నౌక పోర్టులోనే ఉంది. ముందుగా ఇచ్చిన సమాచారం ప్రకారం నౌక క్లియరెన్స్ తేదీ తర్వాత నుంచి ప్రతి రోజుకు డెమరేజ్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంది. అయితే.. ఈ డెమరేజ్ ను ఎవరు చెల్లించాలన్న దానిపై ఇప్పుడు ఎగుమతిదారుల మధ్య పంచాయితీ నడుస్తోంది.విశ్వసనీయ సమాచారం ప్రకారం డిసెంబరు 5 నుంచి డెమరేజ్ వేయటానికి స్టెల్లా యాజమాన్యం నిర్ణయించినట్లు తెలుస్తోంది. రోజుకు దగ్గర దగ్గర 22వేల అమెరికా డాలర్లు డెమరేజ్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని చెబుతున్నారు. మన రూపాయిల్లో రూ.18.73 లక్షలుగా చెప్పాలి. అంటే.. తుపాను తదితర అంశాల్ని మినహాయించినా డెమరేజ్ రూపంలో రూ.7.11 కోట్లు చెల్లించాలి. నౌక నిలిచిపోవటానికి కారణమైన బాలాజీ ఎక్స్ పోర్ట్స్ కంపెనీదే కారణంగా కాబట్టి.. ఆ సంస్థనే డెమరేజ్ మొత్తం చెల్లించాలని చెబుతున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో డెమరేజ్ మొత్తాన్ని మినహాయింపుకోరినా షిప్పర్ అంగీకరించటం లేదంటున్నారు. దీంతో.. పవన్ నోటి నుంచి వచ్చిన సీజ్ ద షిప్ మాటకు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తోందంటున్నారు.

# రేవంత్ వారి రైతుభరోసా వచ్చేసింది.. కీలక అంశాలేమంటే?



రేవంత్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఒక అంశంపై తరచూ ఆసక్తికర చర్చ నడుస్తోంది. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధును రేవంత్ సర్కారు కంటిన్యూ చేస్తుందా? లేదా? అని. గత ప్రభుత్వం ఏకరానికి రూ.10వేలు చొప్పున ఇస్తే.. తమ పాలనలో ఎకరానికి రూ.12వేలు ఇస్తామని చెప్పిన రేవంత్.. తమ ప్రభుత్వ హయాంలో అలాంటి ప్రకటన ఏమీ చేయకపోవటంపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఇదిలా ఉంటే.. శనివారం ముగిసిన మంత్రివర్గ సమావేశం అనంతరం.. రైతు భరోసాపై కీలక ప్రకటన చేశారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. గత ప్రభుత్వం రైతుబంధు కింద ఎకరానికి రూ.10వేలు ఇస్తే.. తమ ప్రజాపాలనలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2వేలు అదనంగా పెంచి అందరికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయించినట్లుగా పేర్కొన్నారు. భూములున్న వారికి రైతుభరోసా వస్తుందని.. భూములు లేని వారికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' ఇస్తామని వెల్లడించారు. తండాలు.. గూడెల్లోని వ్యవసాయ రైతుకుటుంబాలకు భూమి లేకపోవటం శాపమవుతుందని.. అలాంటి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు రేవంత్ రెడ్డి. తాను.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటనలకు వెళ్లినప్పుడు ఈ విషయాన్ని పలువురు తమ ద్రష్టికి తీసుకొచ్చినట్లు చెప్పిన సీఎం రేవంత్.. 'భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించాం. ఈ పథకానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంగా నామకరణం చేస్తున్నాం" అని చెప్పారు. అదే సమయంలో తాము అందించే రైతు భరోసాకు పరిమితుల్ని చెప్పేశారు సీఎం రేవంత్. రాళ్లూరప్పులు.. కొండలు.. గుట్టలు.. స్థిరాస్తి వెంచర్లు.. రహదారులు.. నివాస.. పారిశ్రామిక.. వాణిజ్య అవసరాలకు ఉపయోగించే భూములు.. నాలా మార్పిడి చేసినవి.. వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వం సేకరించిన..



వ్యవసాయయోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని ముఖ్యమంత్రి తేల్చేశారు. ఈ సమాచారాన్ని గ్రామసభలు నిర్వహించి ప్రజలకు వివరిస్తారన్నారు. రైతుల నుంచి ఎలాంటి దరఖాస్తుల అవసరం లేకుండానే రైతుభరోసాను చెల్లించాలని డిసైడ్ చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూమికే ఇవ్వాలన్న నిర్ణయం నేపథ్యంలో.. మళ్లీ దరఖాస్తు చేయాలా? అన్న సందేహానికి బదులు చెబుతూ.. ఆ అవసరం లేదని తేల్చారు. రెవెన్యూ రికార్డులు.. ధరణి లోపాల కారణంగా పరిశ్రమలకు.. స్థిరాస్తి భూములు.. ప్రభుత్వం సేకరించిన భూములకు రైతుబంధు ఇచ్చినట్లుగా చెప్పిన సీఎం.. రైతుభరోసాలో అలా జరగదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగానే రైతుభరోసా కోసం సాయాన్ని రూ.10వేల నుంచి రూ.12 వేలకు పెంచామని.. భూమిలేని పేదలకు రూ.12 వేలు ఇస్తున్నట్లుగా చెప్పుకొచ్చారు. ఆదాయ వనరులు పెంచటం.. పేదలకు పంచటమే తమ ప్రభుత్వ విధానంగా ముఖ్యమంత్రి రేవంత్ చెప్పుకోవటం గమనార్హం.

## 'గేమ్ ఛేంజర్' ఈవెంట్ బాధిత కుటుంబాలకు పవన్ ఆర్థిక సాయం



విజయవాడ : 'గేమ్ ఛేంజర్' ఈవెంట్ కు వచ్చి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంగతి విదితమే. వారి మృతి పట్ల ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జనసేన పార్టీ తరఫున బాధితుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. దీనికి సంబంధించి సోమవారం పవన్ ఓ పోస్ట్ పెట్టారు. " కాకినాడ - రాజమహేంద్రవరం మధ్య ఉన్న ఏడీబీ రోడ్డు ఛిద్రమైపోయింది. గత ఐదేళ్లలో ఈ రోడ్డు గురించి ఎవరూ పట్టించుకోలేదు. పాడైపోయిన ఈ రోడ్డును కొంతకాలంగా బాగు చేస్తున్నారు. ఈ దశలో ఏడీబీ రోడ్డుపై చోటుచేసుకున్న ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యా. కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ, తోకాడ చరణ్ శనివారం రాత్రి ద్విచక్ర వాహనంపై ఇళ్లకు వెళ్తున్న సమయంలో వేగంగా వస్తోన్న మరో వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో వారు మృతిచెందారు. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కాకినాడ-రాజమహేంద్రవరం మధ్య ప్రయాణానికి ఎంతో కీలకమైన రహదారి ఏడీబీ రోడ్డు. గత ప్రభుత్వం ఈ రోడ్డు విస్తరణ, పునర్నిర్మాణం గురించి పట్టించుకోలేదు. కనీస నిర్వహణ పనులు కూడా చేయలేదు. సరైన విద్యుత్ దీపాలు కూడా లేవు. ఫలితంగా ప్రమాదాలు పెరిగాయి. ఐదు నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడే రోడ్డు ఇది. రెండు నగరాల మధ్య ప్రయాణాల కోసం ప్రజలు ప్రత్యామ్నాయ రోడ్ల మీద వెళు_న్నారు. కూటమి ప్రభుత్వం ఏడీబీ రోడ్డు పనులు చేపట్టింది. ఈ దశలో ప్రమాదం చోటుచేసుకోవడం బాధాకరం. గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుక నుంచి ఇళ్లకు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఇళ్లకు సురక్షితంగా వెళ్లండి అని ఆరోజు వేడుకలో ఒకటికి, రెండుసార్లు చెప్పాను. ఈ ప్రమాదం నన్నెంతో బాధించింది. జనసేన పార్టీ తరఫున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున ఆర్థికసాయం అందిస్తాం. ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించే ఏర్పాట్లు చేయాలని నా కార్యాలయ అధికారులకు స్పష్టం చేశాను. ఇకనుంచి పిఠాపురం నియోజకవర్గ పర్యటనలకు ఏడీబీ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగించాలని నిర్ణయించుకున్నాను " అని పవన్ వివరించారు. మరోవైపు, ఈ ఘటనపై చిత్ర నిర్మాత దిల్ రాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రకటించారు.

## ఎనిమిది నెలల చిన్నారికి హెచ్ఎంపివి పాజిటివ్



బెంగళూరు : ఇటీవల చైనాలో హెచ్ఎంపివి (హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్) వైరస్ కేసులు వెలుగులోకి వచ్చి కలకలం సృష్టించాయి. ఈ క్రమంలో తాజాగా బెంగళూరులో ఎనిమిది నెలల చిన్నారికి హెచ్ఎంపివి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. జనవరి 2వ తేదీన చిన్నారి నమూనాలను పరీక్షించగా ల్యాబ్ రిపోర్టులో చిన్నారికి హెచ్ఎంపివి పాజిటివ్‌గా నిర్ణారణ అయినట్లు తేలిందని బిబిఎంపి (బృహత్ బెంగళూరు మహనగర పాలికే) ఆరోగ్య శాఖ వర్గాలు సోమవారం వెల్లడించాయి. అయితే ఈ చిన్నారి కుటుంబ సభ్యులు ఇటీవల ప్రయాణం చేయలేదని, వారిలో కూడా ఈ వైరస్‌కు సంబంధించిన లక్షణాలు ఏవీ లేవని బిబిఎంపి ఆరోగ్యశాఖ తెలిపింది. అయితే చిన్నారి కుటుంబ సభ్యుల వ్యక్తిగత సమాచారాన్ని తీసుకోలేదని, దానిపై పూర్తిగా తెలుసుకునేందుకు ప్రయత్నిస్తామని బిబిఎంపి ఆరోగ్య శాఖ అధికారులు మీడియాకు వెల్లడించారు. కాగా, ఈ వైరస్ ప్రధానంగా చిన్నారులను ప్రభావితం చేస్తుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 0.7 శాతం చిన్నారులు ఈ వైరస్ బారినపడే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు అంచనా వేశారు. ఏది ఏమైనా చిన్నారికి ఈ వైరస్ సోకడానికి గల కారణాల్ని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు కర్ణాటక ఆరోగ్యశాఖ అధికారులు పేర్కొన్నారు.

## ఎట్టకేలకు కాకినాడ తీరం నుండి బయలుదేరిన స్టెల్లా నౌక ..!



కాకినాడ : గత నవంబర్ 11వ తేదీన కాకినాడ తీరంలో ఆగిపోయిన స్టెల్లా ఎల్ షిప్ ఎట్టకేలకు సోమవారం పశ్చిమాఫ్రికాకు బయలుదేరింది. మళ్లీ 55 రోజుల తరువాత కస్టమ్స్ అధికారులు క్లియరెన్స్ ఇవ్వడంతో పశ్చిమ ఆఫ్రికా తీరంలోని బెనిన్ దేశ వాణిజ్య కేంద్రం కొటోనా పోర్టుకు నౌక ప్రయాణమయ్యింది. కొటోనా పోర్టుకు వెళ్లడానికి కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ ఆదివారం అనుమతినిచ్చారు. హల్దియా నుంచి 2024 నవంబరు 11న కాకినాడ తీరానికి స్టెల్లా షిప్ వచ్చిన సంగతి తెలిసిందే.

### నౌకలో పేదల బియ్యం గుర్తింపు

హల్దియా నుంచి గతేడాది నవంబరు 11న కాకినాడ తీరానికి స్టెల్లా నౌక వచ్చింది. నౌకలోకి 32,415 టన్నులు లోడయ్యాక నవంబరు 27న అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయగా పేదల బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ప్రభుత్వ ఆదేశాలతో డిసెంబరు 4న మరోసారి తనిఖీలు చేయగా.. బియ్యంలో 36 శాతం ఫోర్టిఫైడ్ కర్నెల్స్ ఉన్నట్లు తేలింది. దీంతో నౌకలోకి రేషన్ బియ్యం ఎత్తిన సత్యం బాలాజీ ఇండస్ట్రీస్ ఓనర్ ప్రదీప్ అగర్వాల్, మేనేజర్ కళ్యాణ్ అశోక్ లపై 6ఏ కింద పౌరసరఫరాల అధికారులు కేసులు నమోదు చేశారు. నౌకలో పట్టుబడిన 1,320 టన్నుల రేషన్ బియ్యాన్ని డిసెంబరు 30న స్వాధీనం చేసుకుని.. గోదాములోకి తరలించి సీజ్ చేశారు. షిప్ ను ఆపినందుకు చెల్లించాల్సిన యాంకరేజి చార్జీ, ఎక్స్పోర్ట్ చార్జీ పోర్టు అథారిటీకి స్టీమర్ ఏజెంట్ చెల్లించారు. ఎగుమతిదారుల అభ్యర్థనతో మిగిలిన బియ్యాన్ని నౌకలోకి లోడింగ్‌కు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ ప్రక్రియ ఆదివారం పూర్తయ్యింది. యాంకరేజి ఛార్జి, ఎక్స్‌పోర్టు రుసుము పోర్టు అథారిటీకి స్టెల్లా నౌక స్టీమర్ ఏజెంట్ చెల్లించి నోడ్యూస్ ధ్రువీకరణ పొందారు. అనంతరం కస్టమ్స్ అధికారులు ఆదివారం క్లియరెన్స్ ఇవ్వడంతో స్టెల్లా నౌక పశ్చిమ ఆఫ్రికా తీరంకు నేడు బయలుదేరింది. తుఫాన్ కారణంగా మొదటి నుంచి స్టెల్లా నౌకకు ఆటంకాలు ఎదురవుతున్న విషయం విదితమే.

## 'విశాఖ ఉక్కు'కు సొంత గనులు కేటాయించాలి

### ఉద్యోగులకు పూర్తి వేతనాలు చెల్లించాలి

### కలెక్టరేట్ ఎదుట విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ నిరసన

విశాఖ కలెక్టరేట్ : విశాఖ ఉక్కు కర్మాగారానికి, సొంత గనులు తక్షణం కేటాయించాలని, విశాఖ ఉక్కును సెయిల్ లో విలీనం చేయాలని, ఉద్యోగులకు పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో విశాఖ కలెక్టరేట్ ఎదుట వందలాదిమంది ఉద్యోగులు బైటాయించి నిరసన తెలిపారు. కూర్మన్నపాలెం జంక్షన్ వద్ద నుంచి గాజువాక మీదుగా వందలాదిమంది ఉద్యోగులు, కార్మికులు కలెక్టరేట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బీచ్ రోడ్డు మీదుగా సాగిన ర్యాలీ కలెక్టరేట్ కు చేరుకుంది. కలెక్టరేట్ వద్ద పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి, స్టాపర్లు ఏర్పాటు చేసి లోపలికి అనుమతించకపోవడంతో, కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్లు ఎ.అయోధ్యరామ్, డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, సిఐటియు నాయకులు డాక్టర్ బి.గంగారావు, ఆర్ కె ఎస్ వి కుమార్, పి.మణి తదితరులు నాయకత్వం వహించారు. నాయకులు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ను పూర్తిస్థాయి సామర్థ్యంతో నడపడానికి ఆర్థిక సాయం అందువల్లనే డిమాండ్ చేశారు. ఈనెల 8న విశాఖ వస్తున్న ప్రధాని మోడీ ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎనిమిదో తేదీ తర్వాత కూడా ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.

# పర్యాటకులను ఆకర్షిస్తున్న ప్రకృతి అందాలు

### అందాల రాచకొండ

### పురాతన కట్టడాలు, ఆలయాలకు ప్రసిద్ధి

### పలు సినిమాల షూటింగ్

### ఫిలింసిటీ ఏర్పాటుపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన

### రాచకొండ అభివృద్ధితో ఉపాధి, ఉద్యోగావకాశాలు



సంస్థాన్ నారాయణపురం: ప్రకృతి అందాలు.. ప్రాచీన కట్టడాలు, పురాతన దేవాలయాలకు పెట్టింది పేరు రాచకొండ ప్రాంతం. ఎత్తయిన కొండలు, ప్రకృతి సోయగాలు, పక్షుల కిలకిలారావాలు, మయూరాల నాట్యం, సెలయేళ్లు, జలపాతాలు.. అంతులేని ఈ ప్రకృతి అందాలకు చిరునామా రాచకొండ. ఆనాడు తెలంగాణ ప్రాంతానికి రాజధానిగా వెలసిన గొప్ప నగరం. ఇప్పటి తెలంగాణ ప్రాంతం అంతటికీ పద్మనాయక వంశీయుల ఏలుబడిలో రాజధానిగా చరిత్ర పుటల్లో నిలిచింది. యాద్రాది భువనగిరి, రంగారెడ్డి జిల్లాల సరిహద్దులోని సంస్థాన్ నారాయణపురం మండలంలో రాచకొండ అటవీ ప్రాంతం 35 వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇది హైదరాబాద్ నగరానికి దగ్గరగా ఉంది. గతంలో మాజీ సీఎం కేసీఆర్ ఫిలింసిటీ ఏర్పాటు కోసం ఏరియల్ సర్వే నిర్వహించి, అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. రాచకొండలో ఫిలింసిటీ ఏర్పాటు చేస్తానని గత సంవత్సరం జూలైలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా ప్రకటించారు. దేశంలోనే అతిపెద్ద రెండో సైబరాబాద్ ఈస్ట్ కమిషనరేట్‌కు.. గత ప్రభుత్వం రాచకొండ పోలీస్ కమిషనరేట్‌గా నామకరణం చేసింది.



### రాచకొండలో చూడదగ్గ ప్రదేశాలు..

రాచకొండలో కట్టడాలు, నిర్మాణాలతో పాటు గుహలు, వందల సంఖ్యలో దేవాలయాలు, శిల్ప కళాఖండాలు, చిత్రాలు ఉన్నాయి. ప్రధానంగా కచేరి ప్రదర్శన శాల, ఉత్సవ విగ్రహాల మందిరం, సన్యాసుల దొన, సంకెళ్ల బావి, మెట్ల బావులు, కోనేర్లు, కోట చుట్టూ ఉన్న రాతి కట్టడా లు, కొండలు, గుహలు, గొలుసు కట్టు చెరువులు, దేవలమ్మ నాగారంలోని నాగాంబిక శిలాశాసనం, గొలుసు కట్టు చెరువులు, గన్నేర్లలోని జాలువారు సెలయేళ్లు, మొల్కచెర్వు ప్రాంతంలోని ఎత్తయిన జలపాతాలు, అంతకు మించి పచ్చటి కొండలు, చిట్టడవిలో నెమళ్లు కనువిందు చేస్తాయి. నక్షత్ర తాబేళ్లకు ఈప్రాంతం ప్రత్యేకం. ప్రకృతి ప్రేమికులు వర్షాలు కురిసిన తర్వాత జూలై, ఆగస్ట్ నెలల్లో రాచకొండకు ఎక్కువగా వస్తుంటారు. చారిత్రక కట్టాడాలు, దేవాలయ సందర్శనకు రోజూ వస్తుంటారు.

### దేవాలయాలకు ప్రసిద్ధి

రాచకొండలో వందల సంఖ్యలో దేవాలయాలున్నాయి. ఎంతో ప్రాధాన్యమున్న పురాతన రామాలయం ఉంది. ఆ రామాలయంలో సహజ పాండిత్య బమ్మెర పోతన పూజలు చేశాడని చరిత్ర చెబుతోంది. గుప్త నిధుల తవ్వకాల్లో బయటపడిన స్వయంభూ లింగేశ్వర శివలింగానికి నిత్యం పూజలు నిర్వహిస్తారు. ఇటీవల పునర్నిర్మించిన సరళమైసమ్మ, శ్రీ లక్ష్మీ నర్సింహ దేవాలయంలో నిత్య పూజలు జరుగుతున్నాయి. సరళ మైసమ్మ దేవాలయం వద్ద ప్రతి ఆదివారం జాతరలా జరుగుతుండటంతో.. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. వీరభద్రస్వామి దేవాలయం, త్రికుటేశ్వర ఆలయం, అమ్మవారి దేవాలయాలు, పురాతన శివాలయంతో పాటు ఆళ్వారుల దేవాలయాలు.. ఇలా రాచకొండ అంతటా విస్తరించి ఉన్నాయి. మహాశివరాత్రికి స్వయంభూ లింగేశ్వర శివలింగం ఉత్సవాలు, గాలిబ్ షాహెద్ హజరత్ ఉర్సు ఒకేరోజు నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత. చౌటుప్పల్ మండలంలోని ఆదిమహావిష్ణువు దేవాలయల సందర్శనకు భక్తులు వస్తుంటారు. రంగారెడ్డి జిల్లా ఆరుట్ల శివాలయంలో ఏకశిల ధ్వజస్తంభంతో పాటు ఇతర శాసనాలు, కట్టడాలు అనేకం ఉన్నాయి. మొల్కచెర్వు ప్రాంతంలో జలపాతాలు పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి.



### పర్యాటకులను ఆకర్షించేలా..

రాచకొండ చారిత్రక నేపథ్యం ప్రతిబింబించేలా ప్రణాళికలు రూపొందించారు. రాచకొండ అటవీ శాఖ బీట్‌లో 657 ఎకరాల్లో ఎకో టూరిజం అర్బన్ పార్క్ అభివృద్ధి చేయనున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే వివిధ రకాల 2500 మొక్కలు నాటారు. పురాతన మెట్ల బావిని అభివృద్ధి చేశారు. రాచకొండ ప్రకృతి అందాలను తిలకించే విధంగా అతి పెద్ద వ్యూ పాయింట్, ప్రధాన ద్వారం అభివృద్ధి. దర్గా నుంచి రాచకొండ కోట వరకు రోడ్డు నిర్మాణం, రోడ్డు వెంట ఉన్న చెరువుల మరమ్మతులు చేశారు. వివిధ రకాల పూల, గడ్డి జాతి మొక్కలతో పాటు విభిన్న రకాల వృక్షాలను పెంచుతున్నారు .

### ఫిలింసిటీకి అనువైన ప్రాంతం..



హైదరాబాద్‌కు రాచకొండ అతి సమీపంలోని ప్రాంతం. గతంలో అప్పటి సీఎం కేసీఆర్ రెండు వేల ఎకరాల్లో ఫిలిం సిటీ నిర్మించాలని ఈ ప్రాంతంలో ఏరియల్ సర్వే నిర్వహించారు. గత సంవత్సరం జూలైలో ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఫిలింసిటీ ఏర్పాటుపై ప్రకటన చేశారు. రాచకొండ గుట్టల్లో ఇప్పటికే పలు సినిమాలను చిత్రీకరించారు. మల్కాపురం ఫూట్ కంచె భూ ముల్లో 'రెబల్'చిత్రం, పవన్‌కల్యాణ్ నటించిన 'గబ్బర్‌సింగ్'సినిమాలో క్లైమాక్స్ సన్నివేశాలను ఇక్కడే చిత్రీకరించారు. మహేశ్‌బాబు హీరోగా 'ఆగడు'చిత్రం క్లైమాక్స్ ఫైట్‌ను కూడా ఇక్క డే చిత్రీకరించారు. రాచకొండలో శ్రీకాంత్ హీరోగా నటించిన 'విరోధి', 'సీ తారాముల కల్యా ణం' సినిమాలో సుమన్‌పై క్లైమాక్స్ ఫైట్లను చిత్రీకరించారు. 'జానకిరామా'హిందీ సీరియల్ నిర్మాణంతో పాటు అనేక షార్ట్ ఫిల్మ్‌లు చిత్రీకరించారు.

# జీవితపు తాళంచెవి



"ఉదయం నాలుగు కాళ్లతో, మధ్యాహ్నం రెండు కాళ్లతో, సాయంత్రం మూడు కాళ్లతో నడిచేది ఏమిటి?" క్రీస్తు పూర్వ కాలపు గ్రీకు విషాదాంత నాటక రచయిత సోఫోక్లిస్ రాసిన 'ఈడిపస్ రెక్స్' నాటకంలో 'స్ఫింక్స్' అడిగే ఈ చిక్కుప్రశ్న పాశ్చాత్య సాహిత్యంలో శ్రేష్ఠమైనది. థీబ్స్ నగరంలోకి ప్రవేశించాలంటే- మనిషి ముఖం, సింహం శరీరం, గద్ద రెక్కలుండే స్ఫింక్స్ ప్రశ్నలకు సమాధానం చెప్పే తీరాలి. లేదంటే మరణం తప్పదు. చివరకు రాజు ఈడిపస్ వాటికి జవాబు చెప్పి, ఆ విచిత్ర జీవి పీడను వదిలిస్తాడు. పాకే బాలుడిగా నాలుగు కాళ్లతో, నిటారుగా నిలబడే యువకుడిగా రెండు కాళ్లతో, వృద్ధుడిగా కర్ర ఊతంగా మూడు కాళ్లతో నడిచే 'మనిషి' దీనికి సమాధానం. ఇందులోదే మరో ప్రశ్న. ఇద్దరు అక్కాచెల్లెళ్లు. అక్క చెల్లికి జన్మనిస్తే, తిరిగి చెల్లి అక్కకు జన్మనిస్తుంది. ఏమిటి ఇందులోని మర్మం? ఆ అక్కాచెల్లెళ్లు రాత్రీ పగలూ అని తెలిస్తే, ఆ రోజు ఎంత బాగుంటుంది! ఇలాంటి చిక్కు ప్రశ్నలు సాహిత్యంలో లెక్కకు మిక్కిలిగా కనబడతాయి. కూట ప్రశ్న, పొడుపు కథ, ప్రహేళికగా అర్థం ఉన్న 'రిడిల్స్' ఆబాలగోపాలాన్నీ అలరిస్తాయి. 'పొడుపు కథల' రూపంలో చెప్పినప్పుడు పిల్లలు వాటికోసం చెవులు అప్పగిస్తారుబీ పెద్దలకు జ్ఞానచక్షువులు తెరుచుకుంటాయి. ఏ స్థాయిలో వారికి ఆ స్థాయి కఠినత్వం, విస్తృతి వీటిల్లో కలగలిసి ఉంటాయి. అందుకే ఇవి సాహిత్యంలో ఒక మనోహరమైన అంశంగా ప్రత్యేకంగా కనబడతాయి. జీవితంలోని సంక్లిష్టతలను తేలిగ్గా విడమరిచి చెప్పడానికి పనికొస్తాయి. నాలుగు వేల ఏళ్ల క్రితం నుంచే జనం తమ మేధాశక్తిని, విశ్లేషణా సామర్థ్యాలను చిక్కుప్రశ్నలతో సాన పట్టుకున్నారు. ప్రపంచానికి తెలిసిన తొట్టతొలి చిక్కుప్రశ్నల్లో ఒకటి ఒకప్పటి సుమేరియన్ (ఇప్పటి ఇరాక్ (ప్రాంతం) నాగరికతా సాహిత్యంలో కనిపిస్తుంది. 'అక్కడొక ఇల్లుంది. అందులోకి ఒకరు గుడ్డివాడిగా ప్రవేశించి, చూపుతో బయటికి వస్తారు. ఏమిటది?' ప్రపంచానికి రాత రూప పలకలను పరిచయం చేసిన సుమేరియన్ నాగరికత మనిషి విజ్ఞానానికి అమితమైన ప్రాధాన్యతను ఇచ్చింది. అందుకే పై ప్రశ్నకు 'బడి' సమాధానం కావడంలో ఆశ్చర్యం లేదు. అజ్ఞానం అనేది అంధత్వమే కదా! చదువుతో వచ్చే జ్ఞానం మనిషికి ఒక కొత్త చూపునిస్తుంది కదా! "పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లి, చెట్టు పైనుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానంకేసి నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, 'రాజా, శ్రమ తెలియకుండా ఉండటానికి" అంటూ ప్రారంభించి ఒక కథ చెప్పడమూ, ఆ కథ చివర పలు ప్రశ్నలు సంధించడమూ, ఆ కథలోని ప్రశ్నలకు 'సమాధానం తెలిసి కూడా చెప్పలేకపోయావో నీ తల వేయి ముక్కలుగా పగిలిపోతుంది' అని షరతు విధించడమూ, విక్రమార్కుడు జవాబు చెప్పి 'మౌనభంగం కాగానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరిగి చెట్టెక్క'డమూ తెలుగు బాల కథా సాహిత్యంలో ఒక అరుదైన ధారావాహిక వేడుక. మూలంలోని భట్టి విక్రమార్క కథల్లో బేతాళుడు అడిగిన 23 ప్రహేళిక ప్రశ్నల నమూనాలోనే 'చందమామ' పత్రిక ఎన్నో ప్రశ్నలను సంధించింది. అయితే, అసలు మూలంలో విక్రమార్కుడంతటివాడు కూడా జవాబు ఇవ్వలేని ప్రశ్న ఏమిటి? ఇరువురికీ భార్యలు లేని ఓ తండ్రి కొడుకులు తోవలో పాదముద్రలను చూసి, పెద్ద పాదాలావిడను తండ్రీ, చిన్న పాదాలావిడను కొడుకూ పెళ్లాడాలనుకుంటారు. తీరా పెద్ద పాదాలావిడ కూతురుగానూ, చిన్న పాదాలావిడ తల్లిగానూ తేలుతుంది. అయినా ఇచ్చుకున్న మాట ప్రకారమే వాళ్లు పెళ్లి చేసుకుంటారు. అప్పుడు ఆ ఇద్దరికీ చెరొక కొడుకు పుడితే, వాళ్లు వరుసకు ఏమవుతారు? బేతాళుడు అడిగిన ఈ ప్రశ్నకు సమాధానం లేక, విక్రమార్కుడు సహేతుక మౌనం వహించడంతో బేతాళుడు ఆయన వశమవుతాడు. కాలగమనంలో సడలనున్న నైతిక నియమావళికి ఈ ప్రశ్నొక ముందుచూపు. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి 'వడ్లగింజలు' కథలోని ఇతివృత్తం ఒక ప్రశ్న కాకపోయినా చిక్కుతో ముడిపడినదే. "చదరంగానికి అరవై నాలుగు గదులు. మొదటి గదిలో వొక వడ్లగింజ వుంపించండి. తరవాత రెండో గదిలో రెండు, మూడో గదిలో నాలుగు, నాలుగో గదిలో యెనిమిది- యిలాగా వెళ్లినకొద్దీ రెట్టింపు చేయిస్తూ నాకు వడ్లగింజలు దయచేయించండి మహాప్రభూ" అంటూ తాను చదరంగంలో గెలిస్తే ఏమివ్వాలో తన ప్రత్యర్థి అయిన 'శ్రీ వత్సవాయి చతుర్భుజ తిమ్మజగపతి మహారాజులు' గారికి తంగిరాల శంకరప్ప సవినయంగా విన్నవించుకుంటాడు. తీరా ఆటలో మహారాజును కట్టడి చేశాక, "మహాప్రభూ! వారి కోరిక తీర్చాలంటే పెద్దాపురం రాజ్యంలోనే కాదు, త్రిలింగ దేశం అంతటా వరాసగా నూరు సంవత్సరాలు పండిన ధాన్యం అయినా చాలదు" అని తేలినప్పుడు అందరూ నోరెళ్లబెట్టవలసి వస్తుంది. సాహిత్యంలో ఇలాంటి చిక్కుప్రశ్నలు మాటల ఎత్తుగడలను, భాషాపటిమను చాటుతాయి. పాత్ర లక్షణాలను బహిర్గతం చేయడానికీ, వాటి తెలివితేటలను తెలియజెప్పడానికీ, కథను ముందుకు నడపడానికీ కూడా రచయితలు వాటిని ఉపయోగించుకున్నారు. ఈ చిక్కుప్రశ్నలు తరచుగా జ్ఞానం, అవగాహన కోసం మానవుడు చేసే అన్వేషణను సూచిస్తాయి. జీవితం అనేది ఒక తాళం అయితే, దాన్ని తెరిచే తాళంచెవి ఒక కూటప్రశ్న. అదే సమయంలో అది ఒక మనోవ్యాయామం, ఒక భాషావినోదం, ఒక తాత్విక పరిమళం, ఒక జీవిత రహస్యం కూడా!

# సాగు భూముల పైలట్ సర్వే




ఖమ్మం- రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. శనివారం నిర్వహించిన మంత్రిమండలి సమావేశంలో జనవరి 26వ తేదీ నుంచి సాగులో ఉన్న భూములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా అర్హుల నిర్ధారణకు శాటిలైట్ సర్వేను ప్రామాణికంగా తీసుకోవాలని తొలుత భావించింది. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో మండలానికో గ్రామం చొప్పున పంటల నమోదు ప్రక్రియ చేపట్టనుంది. ఆ వివరాలను యాప్‌లో నమోదు చేసి శాటిలైట్ సర్వేతో సరిపోల్చాలని భావిస్తోంది. దీని ప్రకారం ఈ నెల 8వ తేదీలోగా ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో మొత్తం 44 గ్రామాల్లోని 42,000 ఎకరాల్లో సర్వే చేస్తారు. సోమవారం నుంచి ఈ సర్వే ప్రారంభమవుతుంది. వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో విస్తరణ అధికారులు పంటల నమోదు చేపడతారు. ఖమ్మం జిల్లాలో 41 గ్రామాల్లో 20,500 ఎకరాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 43 గ్రామాల్లో 21,500 ఎకరాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 20కి పైగా జిల్లాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే నిర్వహిస్తారు.

### పైలట్ ప్రాజెక్టుగా సర్వే

గతంలో పంటల నమోదు కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రభుత్వం.. 20 జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టు కింద శాటిలైట్ సర్వే నిర్వహించింది. గతేడాది డిసెంబర్ 20 నుంచి 23 వరకు.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ఈ సర్వే జరిగింది. మొత్తం 144 మండలాల్లోని 318 క్లస్టర్లలో ఈ ప్రక్రియ పూర్తిచేసి, సాగు భూములను పక్కాగా లెక్కించారు.

### శాస్త్రీయంగా పంటల నమోదు

రాష్ట్రంలో ఇప్పటివరకు పంటల నమోదు ప్రక్రియ పూర్తి అశాస్త్రీయంగా జరుగుతున్నది. వ్యవసాయాధికారులు మాన్యువల్‌గా ఏయే పంటలు ఎన్ని ఎకరాల్లో సాగయ్యాయో లెక్కిస్తున్నారు. రైతులు చెప్పిన వివరాలపైనే ఆధారపడుతున్నారు. దీనివల్ల వివిధ రకాల పథకాల అమలు, పంట నష్ట పరిహారం అంచనాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా శాటిలైట్ సర్వేకు సర్కారు మొగ్గు చూపింది. ఈ శాటిలైట్ సర్వే ద్వారా క్లస్టర్ల వారీగా ప్రతి 300 మీటర్ల రేడియస్‌లో ఏయే పంటలు, ఎంత విస్తీర్ణంలో సాగయ్యాయో కచ్చితంగా లెక్కించారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాల్లో సర్వే నిర్వహించి ఈ శాటిలైట్ సర్వేతో సరిపోల్చుతారు.

### రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా అంచనా..

సాగుభూముల గుర్తింపు కోసం శాటిలైట్ సర్వే దృష్ట్యా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని ఈ కంపెనీలు అంచనా వేశాయి. ఏఈవోల ద్వారా ఎప్పటికప్పుడూ రైతు వారీగా సాగు వివరాలను నమోదు చేసి, కచ్చితత్వం కోసం గ్రామాల్లో సర్వే నంబర్లవారీగా సాగు భూముల విస్తీర్ణం, అందులో ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందన్న వివరాలను సేకరించాయి. రైతు భరోసాతో పాటు పంటల బీమా అమలు, పంటల స్థితి, ఎదుగుదల, చీడపీడలను గుర్తించడం, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడానికి కూడా ఇదే టెక్నాలజీ వినియోగిస్తారు. కాగా.. ఇప్పటికే తాము రూపొందించిన పంటల వివరాలను వివిధ కంపెనీల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సాగుకు అనువు గానీ ప్రాంతాలను గుర్తించాయి. పంటలకు వచ్చే చీడ పీడలను గుర్తించేందుకు ఏఐ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు.

### సర్వే ఎలా..!

పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాల్లో సర్వే ఎలా ఉంటుందనే దానిపై సందేహాలు నెలకొన్నాయి. ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే నెంబరు, దాని పరిధిలోని మొత్తం విస్తీర్ణం, ప్రస్తుత రబీ సీజన్‌లో ఏయే పంటలు సాగు చేస్తున్నారు? అనే వివరాలను నమోదు చేస్తారు. సర్వేకి సంబంధించిన యాప్ అందుబాటులోకి వచ్చాక క్షేత్రస్థాయిలో పంటల వివరాలు, మార్గదర్శకాల ప్రకారం నమోదు చేయనున్నట్టు ఉమ్మడి జిల్లా వ్యవసాయ అధికారులు ప్రకటించారు. ఈ మూడు రోజులపాటు సర్వే జరిగే అవకాశం ఉంది.